

Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 21

ఆంధ్రపత్రిక

FOUNDER · DESODHARAKA K NAGESWARA RAO

320150

అన్ని శుభదినములలో బహూకరించుటకు

క్రొత్త వస్తువు! అందరికీ అవసరమైనది. ధర రు 2 50 పోస్టేజి వగైరా 0·85

లిఫ్‌కో శుభదిన ప్రేమ కానుక

LIFCO, Madras 17; M Damodaram & Co., Appah Bldgs, Madras 1; Venkatrama & Co, Vijayawada & Branches; and Higginbothams, Mt Rd, Madras-2 & Railway Stalls

సోమవారం 23-4-1962 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

గ్రామ కాంగ్రెస్‌సంఘాల పునరుద్ధరణకు ప్రదేశ్ కాంగ్రెస్ సంకల్పం

వాటి రద్దు కారణంగానే సంస్థ దెబ్బ తిన్నదని అధ్యక్షుని వెల్లడి

మందగా పావలా సభ్యుల్ని చేర్చుకునే పద్ధతి తగదని సలహా: ఐకమత్యం ముఖ్యమని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 22:

గ్రామ కాంగ్రెసు సంఘాలను రద్దుచేసినతరువాత కాంగ్రెసు దెబ్బతిన్నదని, వాటిని తిరిగి నెలకొల్పాలని భావిస్తున్నామని నేడు ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశములో మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అన్నారు.

ఈ సభకు పట్టణ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ దిట్టకవి వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు.

"రెండు చేతులతో సంతకాలు చేసి ఒకటే డబ్బుకట్టి మందగా ప్రాథమిక సభ్యత్వమును చేర్చుకున్న విధానమును తీవ్రముగా విమర్శిస్తూ ఇందువలన కాంగ్రెసు సంస్థ బలహీనపడిందని శ్రీ బ్రహ్మయ్య అన్నారు. "ఈ సభ్యులను చేర్పించటములో గాంధీజీ చెప్పిన మాటలను అనుసరించి ప్రతివారివద్ద పాలును అణాలు వసూలుచేయాలిగాని ఎవరికి వారు మందగా చేర్పించిడము కూడదు. 'క్వాలిటీ' గాని కావలసింది 'క్వాంటిటీ' కాదు. మందల కాంగ్రెస్ సంఘాలు బలీయముగా లేవు. కాలూకా కాంగ్రెస్ సంఘాలకు కూడా ఆఫీసులు లేవు" అన్నారు.

"యువకులు సమైక్యతతో సంస్థను బలపరచాలి. కొత్తవారు లేకపోతే సంస్థకు మనుగడ ఉండదు. అయితే ఎవరికి వారు సంస్థ తమదిగా భావించి దాని అభివృద్ధికి కృషి చేయాలి" అని చెప్పారు.

శ్రీ కాశీశ్వర రావు గారికి జోహార్లు అర్పిస్తూ 1934 లో అఖిల భారత దేశానికి ఆదర్శ ప్రాయముగా వ్యవహరించారనీ, ఆంధ్ర భీష్ముడని, ఓట్లయుద్ధములో ఓట్ల కోసం గాపెట్టుకొని పరరణించారనీ, ఆయన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నారని అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పినట్లు నడవకపోతే విమర్శను ప్రస్తావిస్తూ శ్రీ బ్రహ్మయ్య ఇలా అన్నారు:

"కాంగ్రెసు చరిత్ర తెలియనివారు చెప్పేమాట్ల అది. అధ్యక్షులెవరైనా పంచుకు వాయకులు లేకుగా ఉంటారు. కాంగ్రెసు అధ్యక్షులెవరైనా గాంధీజీ మాటను త్రోసివేశారా? ఆంధ్ర కు ఆంధ్రకేసరి ఏకైక నాయకుడుగా వుండేవారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి."

"ఇటీవల పార్టీపరమైన ఎన్నికలలో కాంగ్రెసువాదులే కొంతవరకు ఆత్మవిధ్వంసమునకు పూనుకున్నారు. కాని ఉపఎన్నికలలో అంతా కలసికట్టుగా పనిచేయడమువల్ల కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందారు" అని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు.

హైదరాబాద్ నిజాంబాద్ వరకాలవలె గుంటూరు - విజయవాడలను జంటనగరాలుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు మాట్లాడుతూ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి దత్తతను ప్రస్తుతించారు. అభిప్రాయ భేదాలు లేకపోతే మరో యాత్రై, అరవై స్థానాలు గెల్చే వారమని అన్నారు. కాసేపటికి కాయకుని ఎన్నిక ఏకగ్రీవముగా జరగడము, ఈ మధ్య జరిగిన మూడు ఉపఎన్నికలలోను కాంగ్రెసు విజయం చూస్తే అంతా కలిసికట్టుగా వ్యవహరిస్తే ముందుకుపోవచ్చన్నారు.

కృష్ణాజిల్లాపరిషత్ అధ్యక్షుడి పదవికి కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికచేయడములో ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు శ్రీ జలగం వెంకట్రావు ఈ ఎన్నిక ఏకగ్రీవముగా జరిగేట్టు చూడాలని కోరారు.

జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. ఆర్. అప్పారావు మాట్లాడుతూ ఉపఎన్నికలలో కాంగ్రెసును గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

శాసనసభాసభ్యుడు శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు వందనసమర్పణ చేశారు.

పరిశీలనకు కాకలసిన బోర్డు పరిపాలనము రవాణా ఆయోగులకు గాను అవసరమైన సౌకర్యాలు కల్పించుకొనుటకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక సౌకర్యాలు కల్పించవలసిన అవసరాలను కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వముల దృష్టికి తీసుకొని రావాలని కూడా నిశ్చయించారు.

చర్చలకు ఆర్థిక వ్యవహారాల భారత సంస్థ జైరెక్టరు ప్రొఫెసరు అయ్యర్ అధ్యక్షత వహించారు.

నూతన కార్య నిర్వాహకులు

హైదరాబాదు ప్రముఖ పత్రికలలో సహకారపత్రి జయాచండ్ డి. లాహోటీ 1962-63 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ వాణిజ్యం, పరిశ్రమల మండలపు ప్రముఖ్య అధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీ ఎం. ఎ. కరీం మరి సీనియర్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు ఎస్. రామచార్, ఎ. యస్. రాజగోపాల్, కె. సి. మెహతా టి. యల్. కపాడియా, వాసుదేవ కె. కాయక్, కె. ఆర్. పట్టాభిరామన్, దరార్ హుస్సేన్ కాజీ, ఎ. అమలోద్ చంద్, హుకుంచంద్ దీవదయాళ్, జయన్ సురాజా, శ్రీధర్ రామన్ కాయక్, ఆర్. యం. త్రివేదీ, పి. టి. పరీఖ్ లను మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఈ 15 మంది త్వరలో సమావేశమై మరి ఇద్దరు ఉపాధ్యక్షులను, ఇద్దరు ప్రతినిధులను చేర్చుకుంటారు.

'చీకటి కొట్లలాంటి' థర్డుక్లాసు పెట్టెలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: చీకటి మయ మూడవ తరగతి రైలు పెట్టెలు 'పంచార చీకటికొట్లను' పోలియున్నాయని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. ఎల్. ద్వివేది నేడు లోక్‌సభలో వర్ణించారు.

రైళ్ళలో జనసమ్మర్దాన్ని తగ్గించడానికి జనతా రైళ్ళను మరికొన్ని మూడవ తరగతి పెట్టెలు చేర్చాలని కోరుతూ శ్రీ ద్వివేది ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

మూడవ తరగతి ప్రయాణికులను ఈనాడు పడుతున్న అవస్థలను వర్ణిస్తూ, వారికి పరిఅయిన సౌకర్యాలు సమకూర్చకుండా రైల్వే శాఖవారు తమ చిత్తమొచ్చినట్లు టిక్కెట్టు ఛార్జీలను పెంచేయడం పెనూనేరమేగా కనపడ్డ శ్రీ ద్వివేది విమర్శించారు.

తీర్మానంపై మిగతా చర్చ రేపటికి వాయిదా పడింది.



ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంఘంవారు సచివాలయ భవనంలో ఏర్పాటుచేసిన సాంస్కృతికోత్సవాలకు గత 16 వ తేదీ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. డా॥ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షత వహించారు.

'రైల్వేల నిర్వహణపై విచారణ అవసరం'

లోక్‌సభలో సభ్యుల హెచ్చరిక

సౌకర్యాలు పెంచకుండా రవాణా రేట్లు, ప్రయాణ ఛార్జీలు హెచ్చించినందుకు తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: రైల్వే శాఖ పనిచేస్తున్న విధానాన్ని పర్యావలోకనం చేయడానికి ఒక ఉన్నతాధికార విచారణసంఘాన్ని నియమించాలని లోక్‌సభలో స్వతంత్ర సభ్యులు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ నేడు సూచించారు. ఈ సూచనను కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్. సి. మాథుర్ బలపరిచారు.

రైల్వేబడ్జెట్‌పై నేడు జరిగిన సాధారణ చర్చలో రైలుఛార్జీలను, సరకుల రవాణా రేట్లను పెంచినందుకు అన్ని వర్గాల ప్రతిపక్ష సభ్యులు, కొందరు కాంగ్రెసు సభ్యులు నిశితంగా విమర్శించారు. సరకుల రవాణాలో రైల్వేశాఖ పూర్తిగా విఫలమైందని, మూడవతరగతి ప్రయాణికులకు సభ్యమైన వసతులను కలిగించలేక పోయిందని సభ్యులందరూ ఆరోపించారు.

శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ (స్వతంత్ర) ఛార్జీలను అధికంచేయడాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తూ రైల్వేల రాబడి ఒక ప్రక్కన అంతకంతకూ పెరిగిపోతున్నా కూడా మూడవ తరగతి ప్రయాణికులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఛార్జీలను పెంచి వారి పరిస్థితిని అధ్వాన్నం చేస్తున్నారని విమర్శించారు. సరకుల రవాణా చేయడంలో రైల్వేశాఖ విఫలమయ్యారనీ, దీనిపై విచారణ జరిపించి, అందుకు కారకులయిన ఉద్యోగులను శిక్షించాలని శ్రీ యాజ్ఞిక్ సూచించారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జి. ఆనందన్ నంబియార్ (మద్రాసు) ఒక మూల రైల్వేల రాబడి ఆకాశాన్ని అంటుతూండగా, ఇలా ఛార్జీలు పెంచడం అనవసరమనీ, ఏమాత్రం సబబు కాదనీ అన్నారు. రైల్వే ఉద్యోగులకు కనువుభత్యం పెంచినందువల్ల ఛార్జీలను పెంచవలసి వచ్చిందని రైల్వేమంత్రి చెప్పిన పంజాబీ సమంజసంగా లేదని, కనువుభత్యానికి రు. 12 26 కోట్లు మాత్రమే అవుతుందని, అభివృద్ధి నిధులకు కావాలంటే సాధారణ రెవెన్యూలనుంచి తెచ్చుకోవచ్చునని సూచించారు.

రైల్వే కార్మిక సంఘాలతోను, ఉద్యోగులతోను ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, రాజకీయ దురభిమానాలకు తావులేకుండా చేయాలని శ్రీ నంబియార్ కోరారు.

ఉభయపక్ష సంప్రతింపులవల్ల, పరిష్కారంకాని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ఒక సుస్థిరమైన న్యాయవిచారణ సంఘాన్ని నియమించాలని శ్రీ గుప్తా (ప్రజా సో.) సూచించారు.

రైల్వేలకార్యనిర్వహణసమర్థతను జరపటానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని శ్రీ కాథురి (కాం) సూచించారు.

"అబ్బబ్బబ్బ - ఆవరా బాబూ - ఓకానీ ఇస్తా- ఆ రైలు బొమ్మతో అవతలపోయి ఆడుకో" -

"అబ్బా అయ్యి - రేట్లు పెరిగాయి."

ఢిల్లీలో నెహ్రూ మహేంద్రచర్చలు

నేపాలీ పత్రికల దుష్ప్రచారం

భారత అధికారులపై అక్రమ ఆరోపణలు

భాట్మండూ, ఏప్రిల్ 21:

భారత్ నేపాల్ దేశాలమధ్య ప్రస్తుతం ఉన్న విభేదాలకు భారతీయ ఉన్నతాధికారులే ప్రధాన కారకులని "నేపాల్ వార్తాసంస్థ ఆరోపించింది.

న్యూఢిల్లీలోని ఈ సంస్థ నిలేఖరి పంపిన సమాచారంలో, నెహ్రూ-మహేంద్ర సంప్రతింపులలో ప్రధాని నెహ్రూ ప్రదర్శించిన స్నేహపూర్వకమైన వైఖరికి పూర్తిగా విరుద్ధమైన వైఖరిని అధికారులస్థాయిసమావేశంలో భారతీయ అధికారులు ప్రదర్శించినట్లు ఆరోపించాడు.

ఈ సమాచారాన్ని నేడు ఇక్కడి సాయంత్రపు వార్తా పత్రికలు ప్రకటించాయి.

నెహ్రూ-మహేంద్ర చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: భారత్ నేపాల్ సంబంధాలను పటిష్టం చేయటానికి ఉద్దేశింపబడిన నెహ్రూ మహేంద్ర సంప్రతింపులు రేపు జరుగనున్న చాలక సమావేశంలో నిర్ణయాలదశ అందుకోగల వనుకుంటున్నారు.

ఇంతవరకూ జరిగిన సంప్రతింపులలో ఉభయపక్షాలకూ గల అనుమానాలను తొలగించుకోవటానికి స్వేచ్ఛగా నిర్మొహమాటంగా మాట్లాడుకోవటం జరిగిందని అభిజ్ఞులు భావిస్తున్నారు.

రేపు ఉభయనాయకుల సమావేశం జరుగబోయేముందు అధికారుల స్థాయి సమావేశంకూడ జరగనున్నది.

సంప్రతింపులను గురించి ఉభయ నాయకులూ సోమవారవాడు సంయుక్త ప్రకటన చేయగల రనుకుంటున్నారు సోమవారంనాటి ఉదయంనుండి మహేంద్ర కాట్మండూకు బయలుదేరుతున్నారు.

రాజు మహేంద్ర ప్రధాని నెహ్రూలు రేపు ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి తిరిగి కలుసుకొనున్నారు.

భారత్ నేపాల్ స్నేహ సంబంధాలు

భారత్ నేపాల్ల స్నేహం దృఢంగా ఉండటానికి నిరంతర ప్రయత్నాలు అవసరమనీ, భారత దేశపు మిత్రత్వానికి తాము ఎంతో విలువ యిస్తున్నామనీ, ఉభయదేశాలమధ్యగల చిరకాల సంబంధాలను విస్తృతం చేయాలనీ తా మెంతగానో వాంఛిస్తున్నామనీ నేపాల్ రాజు మహేంద్ర నేడు భారత్-నేపాల్ మిత్రసంఘంలో ప్రసంగిస్తూ పిల్లడించారు.

'మన ఉభయదేశాలమధ్యగల స్నేహం ఒక వృక్షంలాంటిది. ఈ వృక్షం పెరగాలంటే నిరంతరం నీరు పోస్తుండాలి' అని ఆయన అన్నారు.

'భాషసంస్కృతి పూరితమైన ఈ ప్రపంచంలో ఈ స్నేహం పటిష్టంగా ఉండాలంటే నిరంతరమైన కృషి అవసరం. ఉభయదేశాలమధ్యగల ఈ ప్రాచీనస్నేహం పురాతన సాంస్కృతిక వారసత్వాలనుండి పుట్టిందనిపించింది. ఈ వాస్తవాన్ని గురించి మనం గర్విస్తున్నాం' అని శ్రీ మహేంద్ర అన్నారు.

మైత్రి.

ఆ తరువాత ఉభయులూ నేపాల్ రాయబారి కార్యాలయంలో విందారగించి ఆపైన ఒక గంటసేపు సమావేశమైనారు. ఈ సమావేశంలో, నిన్న జరిగిన అధికార స్థాయి సమావేశంలో పాల్గొన్న ఉభయదేశాల అధికారులూ కూడ పాల్గొన్నారు.

నేపాల్ రాజధానిలో వ్యతిరేకిస్తున్న భారతదేశంలోని నేపాలీల భావప్రకటనా స్వాతంత్ర్యాన్ని నేపాల్ ప్రభుత్వం కోరదగిందిగా ఆరికట్టటానికి ఉన్న యిబ్బందులను వివరించి సమ్మతించటానికి ఇంతవరకూ భారత్ పక్షాన ప్రయత్నాలు జరిగాయని తెలుస్తున్నది.

నేపాల్‌లో మహేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న దర్యాప్తులకు భారతనుండి ప్రోత్సాహం లభిస్తున్నదనే నేపాల్ ఆరోపణను భారత్ ఇదివరకే ఖండించింది.

నేపాల్ సహాయంతో నిర్మిస్తున్న ఖాట్మండూ టెలెట్ రహదారి కేవలం ఆర్థికచర్యయేనని, భారత వ్యతిరేక చర్యకాదనీ భారత్‌ను విశ్వసింపచేయటానికి ఈ సంప్రతింపుల సందర్భంగా నేపాల్ యింతవరకూ ప్రయత్నించిందనీ తెలుస్తున్నది.

నేపాల్‌లో మహేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న దర్యాప్తులకు భారతనుండి ప్రోత్సాహం లభిస్తున్నదనే నేపాల్ ఆరోపణను భారత్ ఇదివరకే ఖండించింది.

నేపాల్ సహాయంతో నిర్మిస్తున్న ఖాట్మండూ టెలెట్ రహదారి కేవలం ఆర్థికచర్యయేనని, భారత వ్యతిరేక చర్యకాదనీ భారత్‌ను విశ్వసింపచేయటానికి ఈ సంప్రతింపుల సందర్భంగా నేపాల్ యింతవరకూ ప్రయత్నించిందనీ తెలుస్తున్నది.

రాజు మహేంద్ర ప్రధాని నెహ్రూలు రేపు ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి తిరిగి కలుసుకొనున్నారు.

డిగాల్‌తో నెహ్రూ సమావేశం

కామన్వెల్త్ ప్రధానుల సభకు వెళ్లే సందర్భంలో

లండన్, ఏప్రిల్ 22: నిరాయుధీకరణ సమస్యపై భారతప్రధాని శ్రీ నెహ్రూ ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ డిగాల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకున్నారని, కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి (నెలాంబరు) హాజరయ్యేందుకు ఇంగ్లండుకు వెళ్లే సందర్భంలో ప్రధాని నెహ్రూ ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ డిగాల్‌ను కలుసుకుంటారని నమ్మదగిన వర్గాలద్వారా నేడిక్కడ తెలిసింది.

అల్జీరియాకు స్వాతంత్ర్యాన్నియిచ్చినందుకు శ్రీ డిగాల్‌ను స్వయంగా అభినందించుటకు ప్రధాని శ్రీ నెహ్రూ పారిస్‌లో కొద్దిసేపు ఆగుతారు.

'తాత్వికస్థాయి పెంచేందుకు చలనచిత్రరంగం తోడ్పడాలి'

ఉపరాష్ట్రపతి ఉద్బోధ: 1961 లోని ఉత్తమ చిత్రాలకు అవార్డుల ప్రదానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: సినీమా నిర్మాతలు తమ వ్యాపారాన్ని మానవునితాత్విక స్థాయినిపెంపొందించేదిగాకూడా గుర్తించాలని, సినిమా ప్రజల జీవితంలో ప్రముఖపాత్రనే వహిస్తుందని ఉపరాష్ట్రపతి డా. రాధాకృష్ణ 1961సం॥లో నిర్మించబడిన ఉత్తమ చిత్రాలకు అవార్డుల నందిస్తూ పేర్కొన్నారు.

మొత్తం రకరకాల చిత్రాలు 82 అవార్డుల సర్టిఫికేట్‌లు మున్నుగుపాటివి పొందాయి. వాటి నిర్మాతలు, దర్శకులు, శాఖలు చాలామంది యీ ఉత్సవాలకు హాజరయ్యారు.

"శాస్త్ర పురోగమనం పెరుగుతున్న యీ రోజుల్లో ఎన్నో అద్భుతాలు జరుగుతున్నాయి వీటని పెరిగే పిల్లలకు చూపించి వారిలో ఉత్తేజభావాలను కలిగించాల్సిన బాధ్యత చలనచిత్ర నిర్మాతలమీద వున్నదని, పిల్లలచిత్రాల పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపాలని నిర్మాతలను డా॥ రాధాకృష్ణ హెచ్చరించారు.

ప్రాంతీయచిత్రాల స్థాయిలోకూడా కొన్ని భాషా చిత్రాలు రాకపోవడం గురించి ప్రస్తావించి, ముమ్మందు యీ లోటు తీరగలదని ఆశిస్తున్నామన్నారు.

"భారతీయ చిత్రాలకు అంతర్జాతీయ ఖ్యాతి వచ్చింది. ముమ్మందు కూడా ప్రభుత్వరంగాలలోను, ప్రయివేటు రంగంలోను కూడా చిత్ర నిర్మాణం జాతీయ అంతర్జాతీయ రంగాలలో గుర్తింపదగ్గ స్థాయిలో కృషిని చేయగలదని ఆశిస్తున్నామని" డా॥ రాధాకృష్ణ చెప్పారు.

రాష్ట్రపతి స్వర్ణపతకం కాంతో 20 వేల రొక్కం, బెంగాలీ చిత్రం "ధరిని నివేదితకు" లభించింది.

అఖిలభారత స్థాయి యోగ్యతా పత్రాన్ని 'పాతమన్నిస్వ' మరాఠీ నవ్వాడి దీనికి 10 వేల నగదు బహుమతి కూడా లభించింది. మరాఠీ చిత్రం 'ప్రపంచ్' కి అఖిలభారత స్థాయి యోగ్యతాపత్రం లభ్యమైంది.

పిల్లల చిత్రాలలో ప్రధాని స్వర్ణపతకం "హత్తి గోల్" విజయం హిందీకి లభించింది. మెరిట్ పత్రాలుకూడా సామిత్రి, పన్నెండు నిశాలి అనే మరి రెండుచిత్రాలకు లభించాయి.

ఫీల్మ్ డివిజన్ నిర్మించిన చిత్రం 'రవీంద్రనాథ్ టాగూర్' డాక్యుమెంటరీకి స్వర్ణపతకం 4 వేలరొక్కం లభించింది. 'సిట్రస్' 'కల్టివేషన్' అనే విద్యావిషయక చిత్రానికి 4 వేల నగదు రాష్ట్రపతి పతకము లభించింది. తిరిగిరాని ప్రాంతీయ స్థాయి అవార్డుల ఆయా భాషా చిత్రాలకు వచ్చాయి.

అంతకు పూర్వం సమాచార ప్రసార శాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ "యీ అవార్డుల ఏర్పాటువల్ల చిత్రాల సాంకేతిక స్థాయి ఇలా ప్రమాణాలు పెరగాలని భావింపబడిందని వాస్తవానికి అంతర్జాతీయంగా ఖ్యాతి గన్న 18 భారత చిత్రాలలో 10 ప్రభుత్వ అవార్డుల నందుకున్నవేనని" తెలియజేశారు.

ఈ అవార్డుల నిర్ణయానికి 27 ఫీచర్ చిత్రాలను, 7 డాక్యుమెంటరీలను, 5 పిల్లల చిత్రాలను, 6 విద్యావిషయిక చిత్రాలను చూశారు. "ఛాయాగ్రహణం, శబ్దగ్రహణం కూడా యీ అవార్డులను పొందే ఏర్పాటుచేయమని" భారతీయ ఫిలిం సమాఖ్యఅధ్యక్షుడు శ్రీ మోషీ యీసందర్భంలో విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెం విద్యుత్కేంద్రం

1964-65 లో పని ప్రారంభం: లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ఆంధ్రప్రదేశ్‌లోని కొత్తగూడెం విద్యుత్ కేంద్రము 1964-65 లో వినియోగములోకి వస్తుందని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఇవాళ లోక్‌సభకు తెలియజేశారు.

60 మిలియన్‌వాట్ల శక్తి కలిగినదిగా రెండుకేంద్రాల ఏర్పాటుకు కావలసిన యంత్రపరికరాల వివరాలను ప్రొక్యూర్మెంటు అధికారులు తయారుచేస్తున్నట్లు ఎ. కే. గోపాలన్ ప్రశ్నకు సమాధానము ఇస్తూ ఇరిగేషన్ మంత్రి చెప్పారు.

ఈ ప్రొక్యూర్మెంటు అవసరమైన విదేశీ ద్రవ్యమును పునర్నిర్మాణము అభివృద్ధికి సంబంధించిన అంతర్జాతీయ బ్యాంకు నుండి సర్దుబాటుకాగలదన్నారు.

విమాన ప్రమాదం

తెనుసికగల్వ (హోండురాస్), ఏప్రిల్ 22: ఈ పనామాలోని పర్వత ప్రాంతంలో నిన్న ఒక విమానం కూలిపోయింది. అందులోవున్న అమెరికన్ యాత్రికులు అరుగురూ మృతిచెందారు

వీలైనన్ని వస్తువులపై ఒకేచోట అమ్మకంపన్ను విధింపు మేలు

ప్రభుత్వానికి వర్తకమహాసభ సూచన

అక్రాయ్ రద్దుచేయాలని, చట్టం సవరణకు సమష్టిసమావేశం ఏర్పరచాలని అభ్యర్థన

హైదరాబాదు, ఏప్రిల్ 21:

సాధ్యమైనన్ని వస్తువులను ఒకచోటనే విక్రయంపన్ను విధింపువిధానం క్రిందకు తీసుకొనిరావాలని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల మండలులసమాఖ్య ఏర్పాటుచేసిన వర్తకమహాసభవారు సిఫారుచేశారు.

ఉత్పత్తికేంద్రముద్వారా మార్కెట్‌లోకి వెళ్లే వరకులను విక్రయంపన్నునుండి మినహాయించి, ఎక్సయిజ్‌సుంకం విధించాలని కూడా సూచించారు.

అక్రాయి పన్ను వ్యాపారాభివృద్ధికి అటంకముగా వుంటున్నందున దానిని తీసివేయాలన్నారు.

అదాయానికి లోటురాకుండా గతానుభవమును దృష్టిలో వుంచుకొని విక్రయంపన్ను చట్టమును పూర్తిగా సంస్కరించేనిమిత్తము వ్యాపారులు, ఉద్యోగులు, శాసనసభా సభ్యులతో కూడిన ఉన్నతాధికార సంఘమును నియమించాలని మహాసభవారు కోరారు.

కామిషేషన్ ద్వారా శాసనపరిషత్‌లో వ్యాపారస్థులకు తగిన ప్రాతినిధ్యము ఇవ్వాలని అర్థించారు.

పరీక్షలకు సంబంధించినంతవరకు లఘుపరీక్షలకు ఉదారముగా ఆర్థిక సహాయం సమకూర్చుటకు, ముడిపదార్థుల పరఫరా విక్రయ సౌకర్యాల కల్పనకు ప్రభుత్వము ఎక్కువ శ్రద్ధతీసుకోవాలని నిర్ధారించారు. ఘన్నులు మినహాయింపు, ముదరాల రూపములో మధ్యవర్తనము, లఘుపరిశ్రమలను ఆదుకోవాలని, పనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక సహాయం సమకూర్చాలని కోరారు.

వివిధ ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు ఉత్పన్నమయ్యే సమస్యలను సత్వరి జాణిజ్య మండలితో సంప్రదింపులు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

విద్యుచ్ఛక్తి సప్లయి విషయములో తీర్చవలసిన అత్యవసర పరిస్థితి విషయంలో ప్రభుత్వము ఈ సమస్యను పరిశీలించి పరిష్కార మార్గము సూచించే నిమిత్తము అధికార, అనధికార సభ్యులతో ఒక సంఘాన్ని వేయాలని సూచించారు.

పరిశ్రమలకు కావలసిన పెట్టుబడి సమకూర్చుటకు ఆంధ్రప్రదేశ్ ఆర్థికసంస్థ ఏర్పాటు చేయాలని కోరారు.

విక్రయపన్ను చట్టము సవరణకు సమష్టిసమావేశం ఏర్పరచాలని సూచించారు.

రష్యా యుగోస్లావియాల విభేదాల సర్దుబాటు కృషి

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 22: యుగోస్లేవియా అధికారులతో రహస్యాలాపాలు పంపతులుగా జరిపిన అనంతరం పోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో నేడు మాస్కోకు బయలుదేరారు

యుగోస్లేవియా, సోవియట్ రష్యా విదేశాంగమంత్రులు చేసిన సంయుక్త ప్రకటనలో 'స్నేహపూర్వకమైన వాతావరణంలో అనేక విషయాలపై నిర్మొహమాటంగా ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకోవటం జరిగింది' అని పిల్లడించారు. ప్రధాన అంతర్జాతీయ సమస్యలలో ఉభయదేశా దృక్పథంలోనూ గల సమానత్వం ఈ చర్చలో ధృవపడిందని ఈ ప్రకటన పిల్లడించింది.

సంప్రతింపుల ప్రయోజనకరంగా జరిగాయని శ్రీ గ్రోమికో అన్నారు. ఇందువల్ల ఉభయదేశాల స్నేహం దృఢతరం కావటానికి దోహదం జరుగగలదని ఆయన ఆశించారు.

ఉన్నతశ్రేణి సోవియట్ నాయకులలో ఒకరు గత కాలం గేండ్ల లోనూ యుగోస్లేవియాకు రావటం ఇదే ప్రథమం.

సంప్రతింపులను గురించి యుగోస్లేవియా అధికారులు చాల సంతృప్తిని కనపరుస్తున్నారు.

మర్రిపాడులో వడగళ్లవాన

రు 15 వేల పరిపైరు నష్టం

వాయల్పాడు, ఏప్రిల్ 18: వాయల్పాడు తాలూకా, మర్రిపాడు గ్రామంలో నిన్న సాయంత్రము 5 గంటలనుండి సుమారు 8 గంటలసేపు కనివినీ ఎఱుగనంతగా, గాలి వడగళ్లతో కుంభవర్షము కురిసింది ఫలితంగా ఆ గ్రామానికి చేరిన ఉపరిక్కాయలపల్లె, మరో మూడు పల్లెల్లో జొన్న శేనో కోయబడినవి పరిపైరు నష్టమైంది వడగళ్లుపడి వడ్లన్నీ నేలపా లయ్యాయి. సుమారు రు 15 వేల నష్టము సంభవించిందని అంచనా. రైతులు చాలా దీన మనస్కులై వున్నారు మామిడికాయలన్నీ రాలిపోయినవి. ఇతర చెట్లన్నీ ఆకులు రాలిపోయి మోడులవలె వున్నవి.

ఏలూరు

ఏలూరులోకూడా వడగళ్ల వాన పడినది ఇలాంటివర్షము ఎన్నడూ కురయలేదని ప్రజలు చెబుతున్నారు అంగళ్లము, అంగుళమున్నర వ్యాసము గల వడగళ్లు తారురోడ్లపై తట్టలతో పోగుచేయవలసి పడినవి. చెట్లఆకులు చాలావరకు రాలిపోయినవి సుమారు 5 దుక్కి పాన కురిసి, వాతావరణము చల్లబడినది. (స్వ. వి)

పట్టాలు తప్పిన గుడ్స్ బండి

గోరఖ్‌పూర్, ఏప్రిల్ 20: నేటి ఉదయం ఘర్‌ఖాబాద్ స్టేషనులో కి ప్రవేశిస్తున్న ఒక గుడ్స్‌బండి పట్టాలు తప్పి సమీపభవనానికి ఢీకొన్నది రసరుగాయపడ్డారని ఈశాన్య రైల్వేశాఖ వెల్లడించేసింది.

గాయపడ్డవారు ఇంజన్ డ్రైవరు, భవనంలోనివారు ఇద్దరు.

రెళ్ళి రాకపోకలు యథావిధిగా జరుగుతున్నాయని ప్రకటన తెల్పింది.

పోసుగ్రాడ్యుయేట్ పరీక్షాఫలితాలు

1964నుంచిరెండేతరగతులు; ఉస్మానియా నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19 1964 మార్చి-ఏప్రిల్ పరీక్షల నుంచి పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు అర్హత పొందు, కామర్స్ తరగతుల విద్యార్థులకు మొదటి రెండు తరగతులు మాత్రమే ఉంటాయి ఫలితాలు ఆవిధంగానే ప్రకటింప బడతాయని ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నారు

త్రివర్ణం

ఆంధ్రప్రదేశ్, రోడ్డురవాణా సంస్థకు రవీంద్రఫెని షీల్డు

1-0 గోలుతో టెలిగ్రాఫ్ ఇంజనీర్ల జట్టు ఓటమి ఇషాన్ ప్రతిభ

హైదరాబాదు, ఏప్రిల్ 21. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థజట్టు తంతితపాలా ఇంజనీర్ల జట్టును ఒకగోలుచేసి ఓడించి నేటి సాయంత్రం రవీంద్ర ఫెని స్మారక ఫుట్ బాల్ షీల్డును గెలుచుకొన్నది.

కిషింద రాజాగు జింఖానా గ్రౌండ్సులో నేడు ఈ రెండు జట్లమధ్య పైనలుపోటీ జరిగింది ఆట ప్రారంభంనుంచి ఇంజనీర్లజట్టుదే పైచేయిగా వున్నది. అయితే జట్టులోని ఫార్వర్డు ఆటగాళ్ళు జంకుతూ ఆడారు ఇంజనీర్లు మొత్తం అరుసార్లు గోలుచేసే ఛాన్సులను కోల్పోయారు. గోలు చేసుకునకువచ్చి, బంతులు నెట్టులోకి వెళ్ళలేకపోయాయి రోడ్డురవాణా సంస్థ ఉద్యోగులకు గోలుచేసేందుకు ఒక్కటే అవకాశం దొరికింది ఆట 7వ నిముషంలో ఇషాన్ 'ఏంగిల్ షాట్' లో బాల్‌ని సరాసరి గోలువైపు కొట్టాడు అయితే ఇంజనీర్లజట్టులోని పాండు బంతిని మధ్యలో ఆపేసా, మళ్ళీ వెంటనే ఇషాన్ దుందుకు వచ్చి బంతిని గోలులోకి కొట్టాడు.

రాష్ట్ర రవాణా కార్మికసంఘ కార్యదర్శి శ్రీ వి.వి. మరుమూర్తి అధ్యక్షతవహించి విజేతలకు ట్రాఫీని బహూకరించారు

అంతకుముందు పోటీ నిర్వాహకులు డి. వి ఆర్. మిల్సు మేనేజరు శ్రీ హెచ్. డి గమాడియా మాట్లాడుతూ మిల్సు కూజ మేనేజర్ శ్రీ ఫెనికుమారుని స్మారకార్థం ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు పోటీలలో 12జట్లు పాల్గొన్నాయి

భారతజట్టు 218 ఆలౌట్

వీవర్డు-విండ్వర్డు జట్టు 2 వికెట్లకు 70 పరుగులు

చెన్నై, పెషంట్ కిట్స్, ఏప్రిల్ 20. భారత-వీవర్డు-విండ్వర్డ్సుజట్ల మధ్య నేడు క్రికెట్ ప్రారంభమైన శ్రీ కెట్ ఆట ఆశరయేసరికి స్థానికులు 2 వికెట్లకు 70 పరుగులు చేశారు. అంతకుముందు మనజట్టు 218 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఈ ఆట ఇంకా రెండురోజులు జరుగుతుంది. సుర్తి 41 పరుగులు చేసిన తర్వాత గాయం తగలడంవల్ల ఆట నుంచి వెళ్ళిపోయారు. స్థానికజట్టు రెండు వికెట్లను రంజనే, ప్రసన్న పుచ్చుకున్నారు

భారతజట్టులో ఇంజనీర్ (62) అందరికన్న ఎక్కువ పరుగులు చేశారు.

జకార్తా ఉత్సవానికి భారత ఆటగాళ్ళు

ఎన్నిక చేసేందుకు బెంగుళూరులో ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: జకార్తా (ఇండోనీషియా) లో జరుగబోయే నాల్గవ ఆసియన్ క్రీడోత్సవానికి భారతీయ ఆటగాళ్ళను ఎన్నిక చేసేందుకు, బెంగుళూరులో 'ట్రయల్స్'కు ఏర్పాట్లు చేస్తున్నారు.

భారత్ అమెచ్యూర్ క్రీడా సమాఖ్యవారు ఈ సందర్భంలో ఒక ప్రకటన చేస్తూ మే 26 న ట్రయల్స్ ప్రారంభమయి జూలై 22 వరకు జరుగుతాయని వెల్లడించారు. 44 నుంచి క్రీడాకారులకు ఆహ్వానాలు పంపారు వీరిలో 9 మంది స్త్రీలు.

పైనిటాల్ లోహూడా ట్రయల్స్ జరుగుతాయి.

విశాఖ నౌకాశ్రయ శిక్షణ పాఠశాల

నేర్పుగల కార్మికులకు శిక్షణ: లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21. విశాఖపట్నంలోని హిందూస్థాన్ నౌకాశ్రయంలోవున్న శిక్షణ పాఠశాలలో పనిలో నేర్పరులయిన కార్మికులకు శిక్షణ నివ్వడానికి కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రవాణాశాఖ సహాయ మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

శ్రీ సుబోధ హన్స్‌దా వేసిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ మంత్రిగారు పైవిషయాన్ని తెలియజేశారు.

కొచ్చిన్‌లో నిర్మింపబడియే రెండవ నౌకాకేంద్రం ఆర్థిక స్థితిగతులను పరిశీలించడానికి త్వరలోనే ఒక సాంకేతిక సలహా సంఘాన్ని నియమించ కేంద్రప్రభుత్వం పరిశీలించిందని మంత్రి శ్రీ రాజబహదూర్ వెల్లడించారు.

మాంఘీర్ జిల్లాకు గంగానది ముప్పు

53 గ్రామాలు కొట్టుకు పోయే ప్రమాదం

మాంఘీర్, ఏప్రిల్ 20: మాంఘీర్ జిల్లాలోని సుమారు 10,000 కుటుంబాలు నివసిస్తున్న 53 గ్రామాలు గంగానది కరదలబల్ల కొట్టుకుపోయేప్రమాదమున్నదని అధికారపూర్వకంగా వెల్లడయింది.

కచ్చే కరదకాలానికి ముందుగా ఈ గ్రామస్థులకు రక్షణ కల్పించడానికి జిల్లా అధికారులు భూములను ఏర్పాటు చేస్తున్నారు గ్రామస్థుల పునరావాసానికి రు 20 లక్షలు ఖర్చవుతుందని అంచనా.

మద్రాస్‌లోని తోళ్ల పరిశోధనా సంస్థ

అపూర్వ కృషి

మద్రాసు, ఏప్రిల్ 20 ఇచటి కేంద్ర తోలు పరిశోధన సంస్థ చేసిన పరిశోధనల ఫలితంగా భారత తోలు పరిశ్రమ బాగా పైకి రాగల మార్గాలు కనిపిస్తున్నాయి

ఈ సంస్థ సుమారు 10 ఏళ్ళ క్రితం ప్రారంభింపబడింది ప్రపంచంలోని ఇట్టి సంస్థల్లోకల్లా ఇది పెద్దది ఈ సంస్థ తోలు పరిశ్రమకు సంబంధించిన పరిశోధనలకు ఏటారు 15 లక్షలు ఖర్చుచేస్తుంది

ఇచట జరిగిన ముఖ్య పరిశోధకుల్లో ఒకటి గేదె చర్మాన్ని వినియోగించటానికి సంబంధించిన విషయం గో వధ నిషేధింపబడిన దగ్గరనుంచి తోళ్ళ పైభాగాన్ని తయారు చేయటానికి ఇబ్బంది ఏర్పడుతున్నది ఇకపై గేదె చర్మాన్ని వినియోగించి, ఆ ఇబ్బంది తొలగించుకోవచ్చు

గేదె చర్మంనుండి క్రొత్తరకపు తోలును తయారు చేయుటాన్ని కనుగొన్నారు

గేదె చర్మాలను శుభ్రపరచటం, తోలు బొమ్మలు, ఉతకడానికి వీలయిన తోలుదుస్తులు తయారు చేయటానికి కావల్సిన జంతు చర్మాలను డబ్బాలలో నిల్వచేసి ఉంచటం మొదలైన విషయాలు పరిశోధింపబడ్డాయి

చెమ్మగిల్లకుండా క్రోమ్ తోలును కనుగొన్నారు దీనివి బంతులు, పోలో, క్రికెట్ బంతుల ఉత్పత్తిలో వాడనున్నారు

వివిధ రకాల తోళ్ళను పాడవకుండా డబ్బాలలో నీలువేసి వుంటానికి అవసరమైన మార్గాన్ని సాధనాలను సంస్థ కనుగొన్నది తోలును పరిశుభ్రంచేసే మూడు కొత్తపద్ధతులను తయారు చేసింది

తోళ్ళ పరిష్కారం వినియోగించటానికి లాటెక్స్‌లో సంస్థ రెండు సిమెంటులను తయారు చేసింది

ఈ సంస్థ తోలు పరిశ్రమకు సంబంధించిన పరిశోధన విషయాలలో స్వదేశీయులకు, విదేశీయులకు కూడా శిక్షణ యిస్తుంది.

కాన్పూర్, హైదరాబాదు, రాజకోట, బొంబాయిల్లో సంస్థ ప్రాంతీయ విస్తరణ కేంద్రాలను ఏర్పాటుచేసే విషయం పరిశీలింపబడుతున్నదని సంస్థ డైరెక్టర్ డా కె వాయుదమ్మ వెల్లడి చేశారు

ఆంధ్రప్రదేశ్‌లో తోలు పరిశ్రమ విస్తరణకు సంస్థ రచించిన రు 1 కోటి విలువైన ప్రాజెక్టును ఆంధ్రప్రభుత్వం ఆమోదించిందని ఆ ప్రాజెక్టు అమలుదశలో వున్నదని వారు తెల్పారు

బెర్లిన్‌నగరమార్గాలనిర్వహణకు పాశ్చాత్యేతర రాజ్యాల సంఘం

—అమెరికా పథకం

వాషింగ్టన్, ఏప్రిల్ 20 బెర్లిన్ ప్రతిపత్తిమార్గాలను ఒక ప్రత్యేక సంఘం నిర్వహిస్తూ వుండాలని అమెరికా నేడు మిత్ర పాశ్చాత్య దేశాలకు, రష్యాకు సూచించింది ఈ సంఘంలో తూర్పు బెర్లిన్, తూర్పు జర్మన్ ప్రతినిధులిద్దరు సహా రకరకపు కమ్యూనిస్టులు, రకరకపు పాశ్చాత్య ప్రతినిధులు, తుగుర్రు తటస్థదేశాలవారు, వుండాలని తెలిపింది.

తూర్పు-పశ్చిమ బెర్లిన్ వ్యవహారం తేల్చేందుకు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ రస్క్ తన సహచరులు గురించి పోలియట్ ప్రతినిధులతో సంభాషణలు కొనసాగిస్తున్నారు. పోలియట్ రాయబారి అనటోలీడోబ్రినిన్‌తో మాట్లాడుతున్నారు.

అమెరికా ప్రతిపాదనపట్ల రష్యా ఇంతవరకు ఆసక్తి కనబరచలేదు. బెర్లిన్ నుంచి పాశ్చాత్య సైన్యాల ఉపసంహరణకు, పశ్చిమ మార్గాలను పరిరక్షించుటకు కప్పగించేందుకు, వీలిచ్చే కప్పందం చేసుకోవాలనే ఇంకా వాదిస్తున్నారు. తూర్పు జర్మన్ నిర్వహణల్లో ఏమైనా తగాదాలవస్తే వాటిని అంతర్జాతీయ స్థాయిలో పరిష్కరించుకోవచ్చని మాత్రం రష్యా జెనీవాలో సూచించి వున్నది. కాని పాశ్చాత్యులు దీనిని నిరాకరించారు.

తూర్పు జర్మన్ ప్రభుత్వాన్ని పాశ్చాత్యులు గరిష్ట పట్టు అంటే వచ్చే బెర్లిన్ కప్పందాన్ని జెనీవాలో ఆమోదించరాదని పశ్చిమ జర్మనీ నిర్ణయించినది. పైగా కంట్రోలు సంఘంలో జర్మన్ కమ్యూనిస్టు ప్రతినిధుల బండకాదనికూడా వాదిస్తున్నది. ఈ పైఖరిని ఫ్రెంచి ప్రభుత్వం బలపరుస్తూన్నట్లు తేలియవచ్చింది.

హాలెండు, బెల్జియం, రష్యా, తూర్పు జర్మనీ, తూర్పు పోలాండ్ ప్రతినిధులతోపాటు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, పశ్చిమ బెర్లిన్, పశ్చిమజర్మనీ ప్రతినిధులు తటస్థులుగా స్విట్జర్లాండ్ స్వీడన్, ఆస్ట్రేలియాల ప్రతినిధులు వుండాలని, అమెరికా పథకం.

శ్రీ॥ శే॥ విశ్వేశ్వరయ్య స్మారకచిహ్నం

స్థాపించాలని మైసూర్ మంత్రిమండలి నిర్ణయం

బెంగళూరు, ఏప్రిల్ 21 నేడు రాష్ట్ర మంత్రిమండలి సమావేశపై ప్రఖ్యాత ఇంజనీరు శతవృద్ధుడైన శ్రీ॥ శే॥ విశ్వేశ్వరయ్య స్మారకార్థం ఒకవిగ్రహం ఏటువంటి స్మారకచిహ్నం స్థాపించాలి అనే విషయం నిర్ణయించేటందుకు అఖిలభారతీయ స్థాయి సలహాసంఘాన్నొకదాన్ని శ్రీ నిజలింగప్ప అధ్యక్షతనున ఏర్పాటుచేయ నున్నారు ఖరారు అఖిలభారతస్థాయి సాంకేతిక కళాశాలను నిర్మింపవచ్చును. అంతేగాక ఆయన స్వగ్రామం లో కూడా ఒక స్మారక మండపంకట్ట నిర్ణయించుకున్నట్లు మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ కాంతి వెల్లడించారు.

సలహాసంఘంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవాన్‌ను సభ్యునిగా వుండమని కోరగలరని తెలుస్తోంది.

ఎగువ అస్సాంలో తుఫాను, వడగళ్ళవాన

జోర్హాట్, ఏప్రిల్ 21: క్రిందటి వారంలో ఇంచుమించు రోజూ ఎగువ అస్సాం తుఫాను, వడగళ్ళ వానకు లోనయ్యింది. పెక్కుఇళ్లు నేలమట్టమయ్యాయి.

కొన్ని స్థిరమరణంపనేల కార్మికుల ఇళ్లకప్పులు, ఒకగోడౌన్ పైకప్పు గురుతు జారంబాడు గంటలేపు వీచిన తుఫాను గాలికి ఎగిరిపోయాయి

ఆస్తి నష్టమెంతో ఇంకా లెక్కింపబడలేదు.

"తెలుగుజాతికి వెల్గు చూపిన ఆంధ్రనిర్మాత శ్రీనాగేశ్వరరావు"

కాకినాడ వర్ధంతిసభలో ఆంధ్ర కళా పరిషత్ సదస్యుల కవితానీరాజనం

కాకినాడ, ఏప్రిల్ 17

కాకినాడ ఆంధ్రకళా పరిషత్తు, దేశోద్ధారక గ్రంథాలయ పౌరవ్యత సంఘాల సంయుక్తాధ్వర్యాన, నిన్న సాయంకాలం వల్లభాయి పేటలోని పరిషత్ కార్యాలయం విశ్వకళా భవనమందు ఆంధ్రపత్రికా సంస్థాపకులు, దేశోద్ధారక, 'విశ్వదాత', 'కళాప్రపూర్ణ' కాకినాడుని నాగేశ్వరరావు వంతులుగారి 24 వ వర్ధంతి సభ జరిగినది

పుష్పమాలలు వెంచి కోర్టు గౌరవ మేజిస్ట్రేట్ శ్రీ 'రమణశ్రీ' సభ కధ్యక్షత వహించారు శ్రీమతి ఆదిత్య సౌభాగ్యలక్ష్మి గావించిన గీతావిపంచితో సభ ప్రారంభమయింది వంతులుగారి జీవిత వృత్తాంతంలోని కొన్ని ప్రముఖ సన్నివేశాలను పేర్కొంటూ ప్రవచించి, దేశోద్ధారక గ్రంథాలయం పౌరవ్యత సంఘాల తరఫున దేశోద్ధారకునికి పవిత్ర శ్రద్ధాంజలిని సమర్పించి, వంతులుగారిని ప్రత్యేకించి తాను రచించిన గేయాలను శ్రీమతి ఆదిత్య సౌభాగ్యలక్ష్మి పాడి సభికుల నానందపరచారు.

శ్రీ వేంకటేశ్వర కళాశాల (న్యూఢిల్లీ) తెలుగు ప్రొఫెసర్ శ్రీ ఉప్పాడ రాజారావు ఎం ఏ, విద్వాన్ శ్రీ పాలపు వెంకటరత్నం, శ్రీ కె కె కామ్యూయిల్ కవి, శ్రీ నై వి ఎస్ కృష్ణంరాజుగారలు విశ్వదాతకు తమ కవితానీరాజనాన్ని నివాళి యిస్తూ నిరించిన పద్యాలను పరిషత్ సభ్యురాండ్రు హృదయంగమముగ పఠించారు.

ఆంధ్ర పార్లియిట్స్ అర్టు అకాడమీ తరపున వంతులుగారికి ఆర్టిస్ట్ శ్రీ పి మన్‌మోహన్‌రావు జోహారు అర్పించారు పరిషత్ పండితులు, కవులు, కళాకారులు అమరజీవియైన వంతులుగారికి తమ భక్త్యంజలులను ఘటించారు.

"పాత్రౌచితిదాత్మత్వం, పౌరవ్యత సముద్ధరణం, కవిపండిత సత్కారం నాగేశ్వరరావుగారికి నిత్య విధులు తెలుగు జాతికి వెలుగు చూపించిన ఆంధ్రజాతి నిర్మాత ఇన్ని సంఘాలు, సంస్థలు జరిపే పూర్వకాలంలో మన వంతులుగారే ఒక సంస్థ మాన్య జీవితానికి మార్గదర్శకుడుగా, రాజకీయ పరిజ్ఞానంలో కాకలు దీరిన గాంధేయుడు" అని అధ్యక్షపీఠం నుండి శ్రీ రమణశ్రీ వాక్రుచ్చి, వంతులుగారిపై తాము రచించిన పుణ్యస్మృతి సద్యోపహారమును పదివారు వంతులుగారి జీవిత విశిష్టతను గూర్చియు, వారి ఆధ్యాత్మిక చిత్రప్రవృత్తులనుగూర్చియు రమణశ్రీ మాట్లాడుతూ, గీతాధ్వనికారునిగా, పత్రికా నిర్వాహకునిగ, రచయితగా, వాగ్మేయకారిగా, రాజకీయవేత్తగా నాగేశ్వరరావుగారు చేసిన సేవ అపారమనియు, దేశ కల్యాణం కొరకు అమరణాంతం వారు ప్రదర్శించిన ఐహిక ముఖ ప్రతిభా వ్యుత్పత్తుల, సామరస్య విధానమూ, అనన్య సామాన్యమైనదనియు, అజరామర యశోమూర్తులైన వంతులుగారి సమగ్రజీవిత చరిత్రను పుస్తకరూపంలో ప్రచురించి ప్రజాపరికానికి అందించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదనియూ ఉద్ఘాటించారు

వంతులుగారు చూపించిన తెలుగుబాటలో తెలుగు యువకులు పయనిస్తే, వారి పవిత్రాత్మకు శాంతి కల్గడమే కాకుండ, దేశ భవితవ్యం దిద్దుబాటు కాగలదని పరిషత్ కార్యదర్శి శ్రీ జొన్నలగడ్డ అన్నారు

కర్మవీరుడు, నవ్యాంధ్ర నిర్మాత అయిన శ్రీ కందుకూరి వీరేశలింగం వంతులుగారికి, వారి 114 జయంత్యుత్సవ సందర్భంలో యీ సభవారు తమ శ్రద్ధాంజలుల నీరాజనాన్ని సమర్పించారు.

14 వ తేదీన, తమ జన్మస్థలమైన 'ముద్దెనపల్లి'లో పరమపదించిన శతాధిక వృద్ధుడు, మహా మేధావి అయిన 'భారత రత్న, డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి నిర్యాణానికి యీ సభవారు చింతిస్తూ తమ హృదయపూర్వకమైన సానుభూతిని తెలియజేస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చుగాత యని పరమేశ్వరుని ప్రార్థిస్తూ తీర్మానించారు

పరిషత్ కార్యదర్శి వందన సమర్పణ చేయడంతో సభ ముగిసింది (స్వ వి)

గాంధి తత్వప్రచార కేంద్రం జోహార్లు

తిరుపతి, ఏప్రిల్ 16 : గాంధీతత్వ ప్రచారకేంద్రమున శ్రీ శ. కాశీనాథుని నాగేశ్వరరావుగారి వర్ధంతి సభ జరుపబడెను. తత్వప్రచారకులు శ్రీ సంబారి సుబ్బరాజు గారు దేశోద్ధారక నాగేశ్వరరావుగారి జీవిత విశేషములను, ఆంధ్రజాతికి వారు చేసిన అపారసేవను, వారి వ్యక్తిగత ఆదర్శ జీవితమును గురించి మాట్లాడుతూ, ఆంధ్ర దేశమునవే గాక భారతావని గల నిష్కల్మష గాంధీ అనుచరులలో ఒకరన్నారు వారి ఆదర్శ సేవ ఆంధ్రజాతి ఉండు వరకు నిలిచి ఉంటుం దన్నారు.

నార్పల ఆదియాంధ్రుల జోహార్లు

నార్పల, ఏప్రిల్ 16 . అనంతపురం తాలూకా నార్పల గ్రామంలో ఆదియాంధ్ర యువజన సంఘము ఆధ్వర్యమున నేటి సాయంత్రం విశ్వదాత వర్ధంతి జరిగినది శ్రీ శ. దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు వంతులుగారి చిత్రపటమును పూజించారు ఈ వందనంగా జరిగిన సభకు శ్రీ ఎన్ గురుమూర్తి అధ్యక్షత వహించారు యువజనసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం కుల్లాయప్ప సభను ప్రారంభించారు వంతులుగారి కార్యదీక్ష, దేశ నిర్మాణమునందు వారి ఆవేశము, భాషారాష్ట్ర నిర్మాణములో వారు చేసిన కృషిని గూర్చి శ్రీ చిన్న వల్లప్ప వివరించారు సభాధ్యక్షులు, సర్వశ్రీ బి వారాయణ, గుట్టు వల్లప్ప ప్రభృతులు వంతులుగారి దేశసేవను ఉగ్గడించి, వారి అడుగుజాడలలో మనము నడవిననాడే ధన్యులమన్నారు 'జనగణమన' తో సభ ముగిసింది

పోలీసు స్టేషన్ బావిలో శవం

గుంటూరులో సంఘటన

(స్వకీయ విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 20 : రమాల్‌పేట పోలీసుస్టేషన్ కాంపౌండ్‌లో నగభాగమున్న బావిలో నక్క నాగయ్య అనే 22 ఏండ్ల వ్యక్తి శవము కనపడింది శవాన్ని పరీక్షార్థం పంపారు ఈ బావి నగభాగం కాంపౌండ్‌లోకి నగం వెలుపలికి ఉంది నక్క నాగయ్య మృతి విషయాన్ని గుంటూరు సబ్—డివిజినల్ మేజిస్ట్రేట్ పరిశీలిస్తున్నారు.

నాగయ్య, అతని స్నేహితుడు షేక్ మస్తాన్ అనే 18 ఏండ్ల వ్యక్తి ఒక రిక్షాలో ఉండగా అమమానంపై ప్రశ్నించేందుకు పోలీసులు వారిని పోలీసు స్టేషనుకు తీసుకుపోయారట పిల్లిద్దరు పాత వేరస్థులట నాగయ్య ఎలాగో తప్పించుకొని బావిలో దూకాడట

ఈ విషయంలో విధి నిర్వహణలో ఎలాంటి అశ్రద్ధా చేసినట్లు తేలినా అందుకు సంబంధించినవారిపై చర్య తీసుకుంటానని పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి సాన్నయ్య 'ఆంధ్రపత్రిక' విలేకరికి తెల్పారు

పర్ణశాల దేవాలయం ప్రమాద స్థితి

పరిరక్షణచర్య: మంత్రి శ్రీమతి సదాలక్ష్మి వివరణ

భద్రాచలం, ఏప్రిల్ 18. పర్ణశాలలోని జీవాలయము చాలా ప్రమాదకర స్థితిలో వున్నదని, గోదావరినది ఆలయానికి దగ్గరగా వస్తున్నదని, ఇందుకు సంబంధించిన అధికారులను కలుసుకొని ఆలయంచుట్టు గట్టును సిమెంటుపేయించి పటిష్టంచేసేట్లు చూస్తానని జీవాదాయ శాఖమంత్రి శ్రీమతి టి. ఎల్. ఎన్ సదాలక్ష్మి చెప్పారు

గండలి(ఉత్తర కుండం)కు కచ్చారోడ్డు వేయించడంద్వారాను, కుండలపట్ట నది గట్టు దగ్గర పెట్లు కట్టించడంవల్లను అక్కడికివచ్చే యాత్రికులకు సౌకర్యాలు కల్పించవలసి వున్నదని శ్రీమతి సదాలక్ష్మిగారు అన్నారు. భద్రాచలంలోనూ సౌకర్యాలు ఆలించి వంతగాలేవని, యాత్రికులకు ఎక్కువ సౌకర్యాలు కల్పించబడేట్లు చూస్తానని వారు చెప్పారు. (స్వ. వి)

శ్రీ కోదండరామస్వామి ప్రతిష్ఠా మహోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 20 : ఇక్కడ భావనారాయణ వీధియందు చిరకాలమునుండి శిథిలావస్థయందుండి మాతనముగా వున్న రుద్రరించబడిన శ్రీరామచంద్ర మందిరమున శుక్లపక్ష 23 వ తేదీ ఉదయం 7—59 గంటలకు హనుమత్సీతా లక్ష్మణ సమేత శ్రీవ శ్రీ కోదండరామస్వామివార్ల ప్రతిష్ఠా మహోత్సవం జరుగుతుంది

వేములవాడ ఆలయాభివృద్ధి

సంఘాన్ని వేయనున్నట్లు మంత్రి నరసింహారావు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19 వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి త్వరలోనే ఒక దేవాలయ సంఘమును ప్రభుత్వము ఏర్పాటు చేయగలదని ఈ సంఘంలో యాత్రికులకు సౌకర్యాలు కల్పించుటలో ఆసక్తి గలవారిని సభ్యులుగా నియమిస్తారని సమాచార, న్యాయశాఖల మంత్రి శ్రీ పి వి నరసింహారావు చెప్పారు.

మంత్రి దేవాలయానికి వెళ్లి శ్రీ రాజరాజేశ్వరస్వామి దర్శనము చేసుకున్నారు

తమ పర్యటనలో ఇకముందు విధిగా హరిజనవాడలను సందర్శించనున్నట్లు మంత్రి వెల్లడించారు

రాజరాజేశ్వరి దేవాలయం కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా వేములవాడలో ఉంది సంవత్సరం పొడవునా లక్షలాది యాత్రికులు వస్తూ ఉంటారు. ఆదాయం రు 3,50,000 ల వరకు ఉంటుంది

ఇటీవల ఒక అతిథి గృహమును మాత్రము నిర్మించారు యాత్రికుల సౌకర్యము కోసము ధర్మశాలలను నిర్మించవలసి ఉంటుంది భోజన వసతులను కూడా కల్పించవలసి ఉంది పట్టా వంతెన నిర్మాణమును కూడా శీఘ్రతరం చేయాలి సమాచార శాఖల మంత్రి శ్రీ పి వి. నరసింహారావుకు ఒక విజ్ఞప్తిని సమర్పిస్తూ విన్నవించారు

శ్రీ నరసింహారావు వేములవాడ క్షేత్రమునకు రాకపోకల వసతులు, యాత్రికుల సౌకర్యాలు వృద్ధి చేయించడానికి శాయశక్తుల కృషిచేస్తామనే దేవస్థానము పాలకవర్గము ప్రకటించినదనియు, శక్తివంతముగా, సమర్థముగా పనిచేసేట్లు గూడా చూస్తామని హామీలు వాగ్దానము చేశారు

మంత్రి నరసింహారావుగారు శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించి దేవతా మూర్తులకు అర్చనాదికములు జరిపించారు. శ్రీశైలము, భద్రాచలము ముల్లుగు క్షేత్రాల ఉద్ధరణకు శ్రీ - రాజరాజేశ్వరస్వామి నిధుల నుంచి వేలాది నిధులు ఇవ్వబడినా రాజరాజేశ్వర క్షేత్రములో మటుకు యాత్రికుల సౌకర్యాలు దుర్గ్యముగా ఉన్నవని మంత్రి దృష్టికి బహిరంగ సమావేశములో తేలడగా మంత్రిగారు ఈ క్షేత్ర సమున్నతరణకు శక్తివంచనలేక కృషిచేస్తామని ప్రజా సహకారంతో అనతికాలములోనే తగు సౌకర్యాలు సమకూరగలవనే ఆశిస్తున్నామన్నారు

వేములవాడకు వెళ్లడానికి సరియైన రహదారేదని, పెద్ద వాహనాలు కురుస్తే, పూరు ప్రక్కనే ఉన్న ఏరు పొంగి యాత్రికులకు వంతెన లేనందున యిబ్బంది కలుగుతోందని ఈసౌకర్యము వెంటనే చేకూరాలని ప్రజలు మంత్రికి విన్నవించారు. ప్రభుత్వ మీవిషయాన్ని సానుభూతితో పరిశీలించి తగు చర్య తీసుకుంటుందని మంత్రి తెలిపారు వేములవాడ హరిజనవాడలో ప్రజల సౌకర్యాలు గురించి మంత్రి ప్రత్యేకంగా పరిశీలన చేసి వివరణ చేశారు వారి యిబ్బందులు తెలుసుకున్నారు మర్నాడు ఉదయం ఐదులుదేరి కారులో మంత్రి హైదరాబాద్ చేరుకున్నారు

చేనేత పరిశ్రమకు నూలు కొరత

ఆంధ్ర చేనేతకాంగ్రెస్ ఆందోళన: ఆర్థిక సహాయసంస్థలు నెలకొల్పాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 18 : చేనేత పరిశ్రమకు లేని నూలు కొరతను సృష్టించి ధరలను పెంచడం ద్వారా నిర్దేశిత వివక్షత పరిస్థితులవల్ల తీవ్రమైన ఆందోళనను ఆంధ్ర చేనేత కాంగ్రెసు కార్యవర్గం వ్యక్తంచేసింది

చేనేత సహకార సంఘాలకు, మాస్టర్ వీవర్స్‌కు అవసరమైన నూలును నిర్ణీత గరిష్ట ధరలకు మిలుల్లలు సరవరా చేస్తామని టెక్స్‌టయిల్ కమిషనరు ప్రకటించారు కాని అవసరమైన నూలుకు అమ్మకపు రేటుపై పది పైసల కట్టకు వాలు గ్రేడు రూపాయలు అదనంగా చెల్లించవలసి వస్తోందనీ, కొన్ని సందర్భాలలో అక్కరలేని నూలును సైతం కొనవలసిన నూలుతో తిరిగినకు తప్పడంలేదనీ, ఇందువల్ల లక్షలాది చేనేత పరిశ్రమికులు అమిత యిబ్బందులకు లోనవుతున్నారనీ ఇక్కడ శ్రీ ఇనుమర్తి వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశం తీర్మానించింది ప్రస్తుత అమ్ముకపుధరల్లు విధానాన్ని రద్దుచేసి పరిశ్రమికులు తగిన వేతనాలు పొందడానికి వీలుగా న్యాయమైన ధరకు నూలును అందజేయడానికి సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది ఈ సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్దకు రాయబారం పంపడానికి నిశ్చయించారు

సహకార సంఘాలు, మాస్టర్ వీవర్స్ తగినంత సరవరి సౌకర్యాలు లేనందున పరిశ్రమికులకు పని మానవేళ పోయిన్నారని ఇందువల్ల వెంటనే చేనేత పరిశ్రమకు ఆర్థిక సహాయ సంస్థలను నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

చేనేతకాంగ్రెస్ మహాసభను కడపజిల్లాలోని ప్రొద్దుటూరులో వచ్చే జూన్—జూలై నెలలో జరపడానికి తీర్మానించారు

గత సంవత్సరంలో మాదిరిగా కాక, భారత ప్రభుత్వం చేనేత పరిశ్రమాభివృద్ధి నిమిత్తం మన రాష్ట్రానికి కేటాయించిన సెస్ నిధిని బడ్జెట్‌లో పొందు పరచాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.

చేనేత పరిశ్రమాభివృద్ధికి అత్యంతలోలోతి అర్థ జరుగుతున్నా పారిశ్రామికుని జీవన పరిస్థితి అభివృద్ధి పొందలేదని, ఇందుకు వీలుగా సూచనలు చేయడానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచే

కాంగ్రెస్‌లో చేరికకు ఒరిస్సా స్వతంత్రపార్టీ తహతహ

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

కటక్, ఏప్రిల్ 21: ఉత్కళ స్వతంత్ర పార్టీకి చెందినవారు పలువురు కాంగ్రెస్‌లో చేరటానికి కుతూహలపడుతున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి అయిన బిజు పట్నాయక్ నేడు విల్లడించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం గతి కాత్రి నమూ పేశింలో, ఇదివరకు స్వతంత్ర పార్టీ నాయకుడుగా వుండిన డాక్టర్ రామప్రసాద్ మిశ్రా కాంగ్రెసులో చేరటానికి అనుమతించింది.

డాక్టర్ మిశ్రా గణతంత్ర పరిషత్తు స్వతంత్రపార్టీలో దీనబంధుగారు దాని అధ్యక్షుడుగా వుండేవారు ఆ తర్వాత స్వతంత్రపార్టీ నాయకుడై, గత వారంలోనే ఆ పార్టీనుంచి రాజీనామా ఇచ్చారు.

మధ్యంతర ఎన్నికల్లో గణతంత్ర పరిషత్తు అభ్యర్థిగా కాశవపట్నం ఎన్నికైన శ్రీమతి నబకిషోరీదేవి తమ్మున్న ఆ పార్టీకి రాజీనామా ఇచ్చి, కాంగ్రెస్ సభ్యత్వానికి దరఖాస్తు చేశారు. కార్యవర్గం ఆమె దరఖాస్తును కూడా ఆమోదించింది.

కాంగ్రెస్ ఆశయాలలో విశ్వాసం ప్రకటించి, కాంగ్రెస్‌లో చేరగోరే వారిని చేర్చుకొనే అధికారాన్ని అధ్యక్షునికి ఇస్తూ కార్యవర్గం తీర్మానించింది.

పరూకేశాపరంగా శ్రీ పట్నాయక్ పత్రికలవారితో ప్రసంగిస్తూ ఇట్లా అన్నారు: స్వతంత్రపార్టీకి చెందిన కొందరు చాలామంది కాపనసభలోనూ, ఇతరత్రకూడా కాంగ్రెస్‌లో చేరటానికి కుతూహలపడుతున్నారు తమ దరఖాస్తులను నిరాకరింపబడవన్న హామీని ముందు వారు కోరుతున్నారు

మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ టిక్కెట్లు దొరకనందున కినిసి, అధికార కాంగ్రెస్ అభ్యర్థులతో పోటీకి నిలబడి గెలిచిన కొందరు మళ్ళీ కాంగ్రెస్‌లో ప్రవేశం కోరారు. అటువంటి వారి ప్రవేశం ఇప్పుడాదన్న కాంగ్రెస్ పార్టీ మెంటరీ బోర్డు వారి దృక్పథాభిప్రాయాన్ని పురస్కరించుకొని వారి దరఖాస్తులపందర్భంలో మే నేనిర్ణయం చేయలేదు.

మధ్యంతర ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు ప్రతికూలంగా పనిచేసిందుకు కొలనూరు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గోపీనాథ్ దాస్‌ను 6 ఏండ్లు కాంగ్రెసునుంచి తొలగించాలని నేను చేసిన నిర్ణయాన్ని కార్యవర్గం ధృవపరిచింది అఖిల భారత కాంగ్రెస్ సంఘం సభ్యుడైన సురేంద్ర పట్నాయక్ మీద ఇటీవిధమైన ఆరోపణలనురించి ఏ. ఐ. సి. సి. దర్యాప్తు చేయించాలన్న విజ్ఞాపనను కూడా కార్యవర్గం ఆమోదించింది.

మంతెన వెంకట్రాజుకు రాజ్యసభ సభ్యత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 22 కేంద్ర సమాచారశాఖ మంత్రి డాక్టర్ గోపాల రెడ్డి రాజీనామాతో ఏర్పడిన రాజ్యసభ సభ్యత్వము ఖాళీకి శ్రీ మంతెన వెంకట్రాజు పేరును ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సిఫారుసు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి పార్టీకి ఎన్నికలలో డా॥ గోపాలరెడ్డి కాకలి నియోజకవర్గమునుండి లోక్ సభకు ఎన్నికైనారు.

అనేక పైజాలలో గూడిన పెక్కు రకముల పైప లింకు బెల్టింగ్, పరికర్స్ & ఆయిల్ సీల్స్ గురించి వివరాలకు

OIL SEAL TRADERS
24, WALLERS ROAD, MADRAS-2.
Telephone 85789

RC 5112/62 F9(2) D6-4-62

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఅటవీశాఖ

అప్పరుగోదావరి డివిజను రాజమండ్రి కలప వేలం నోటీసు

అప్పరుగోదావరి డివిజను కలప వేలం నోటీసు నిబంధనల ననుసరించి రాజమహేంద్రవరం కోటిలింగాల కలప డిపోలోను మరియు రాజమండ్రి (రూరల్) ధవళేశ్వరము కలప డిపోలోను నిల్వయుంచబడిన సుమారు 80,000 ఘ. అ. చేరు మారుజాతి కలపలాట్లవారీగా తే 26-4-62 ఉదయం 10 గంటలకు అవుసరమైనచో మరునటి దినములలోను అప్పరు గోదావరిజిల్లా పారెస్టు ఆఫీసరువారిచే గాని వారిచే అనుమతిపొందిన మరియొకరిచే గాని వేలము వేయబడును.

పాటపాడదలచినవారు పాటకు పూర్వమే లాటు 1 కి రూ. 500/- చొప్పున ధరావత్తుకట్టవలయును హెచ్చు పాటదారుడు అదేరోజు జాయంతి పాటముగింపులోపుగా పాటమొత్తములో 10 వ భాగము సొమ్ము చెల్లించవలయును. ఇతర మరణులకు జిల్లాఫారెస్టుఆఫీసులోగాని పర్యాటకు కలపడిపో లేదా ఆఫీసులోగాని తెలిసికొనవచ్చును.

(సం॥) ఎ. కె. మాథుర్,
జిల్లాఫారెస్టు ఆఫీసరు, రాజమండ్రి.

అర్జెంటినాకు కొత్త సైనిక మంత్రి

సైనికకక్షుల అమోదతో అంతర్యుద్ధం నివారణ

బ్యూనోస్ ఐర్స్, ఏప్రిల్ 22 — అర్జెంటీనా అధ్యక్షుడు గ్వీడో, జనరల్ అలాన్‌లోపాను సైనిక మంత్రిగా నియమించారు

సైన్యంలో ఏ ప్రతీప రెండు కక్షుల వాయకులతో సంప్రతింపుల అనంతరం ఈ నియామకం జరిగింది. దీనితో దేశాన్ని అంతర్యుద్ధపు అంచులలో పడవేసే ప్రమాదం పన్నగిలినట్లు భావించబడుతోంది

ఆర్థికదళాధిపతి జనరల్ కాంపో పర్వ సేనాని జనరల్ పోర్గీ అధికారాన్ని ధిక్కరిస్తూ, నిన్న తెల్లవారేసరికి తమ యూజమాన్యాధీనల సైనిక విభాగాన్ని రాజధానీనగరమధ్యంలోకి నడిపి, పహారా రించారు జనరల్ పోర్గీ వెంటనే తమ ప్రధాన కార్యాలయ రక్షణకు రెండు పదాతిదళాలను నియమించారు సైన్యములో మూడిక్కి 80 వంతులు పరివారం తమ పక్షమనీ, తాము పర్వసేనాని అనీ జనరల్ కాంపో ప్రకటించారు

పరిస్థితి విషమించకముందే అధ్యక్షుడు ఈ ఇరువురినీ తమ భవనంలో సమావేశపరిచి సంప్రతించి మొదట ముందు సైనికమంత్రిగా కొత్త నియామకం జరిగింది పర్వసేనాని కొత్త మంత్రి నియమించే ఏర్పాటు కూడా జరిగింది కొత్త మంత్రి పదవీస్వీకారం చేసిన తర్వాత పర్వసేనాని పదవినుంచి తప్పుకొంటాడని జనరల్ పోర్గీ అధ్యక్షునికి తెలిపారు

జనరల్ లోపాను జనరల్ పెరాన్ అధికారంలోకి రావటానికి తోడ్పడిన వ్యక్తి. అయితే ఆ పిమ్మట అనతికాలంలోనే వారిద్దరికీ చెడి పోయింది

పేద దేశాలకు ఆహార సరఫరా

10 కోట్ల డాలర్ల పథకం ఆమోదం

బ్యాంకాక్, ఏప్రిల్ 17 ప్రపంచ ఆహార కార్యక్రమాన్ని అలవ్యం లేకుండా ప్రారంభించాలని ఆహార వ్యవసాయ సంస్థ కౌన్సిల్ నేడు సూచించింది 10 కోట్ల డాలర్లు ఖర్చయ్యే ఈ కార్యక్రమ నిర్వహణకు 29 అంశాలతో కూడిన ఒక పథకాన్ని కూడా ఆమోదించింది ఎవరూ వ్యక్తి కక్షిందలేగు

మూడేళ్ళ ప్రాతిపదికపై ఈ కార్యక్రమం అమలు జరుగుతుంది సరుకుల రూపంలో ఆయా దేశాలు స్వచ్ఛందంగా విరాళాలిస్తాయి పేదలు కొన్నంత కూడా అందజేస్తాయి కొన్నరూపవిరాళాలు మొత్తం పథకంలో 1/3 వంతు కనీసం వుంటాయి

ఈ విరాళాలను ఎమితి ద్వారా అత్యవసరముగా కొనవలసి వున్నచోటు మళ్ళీస్తారు నిల్వలు కూడా వుంచుతారు పోషణ పరిగా లేని చోట్ల సహాయ ఆహారపదార్థాలుగా అందిస్తారు పాఠశాల పిల్లలకు భోజన పథకాలు కల్పిస్తారు అభివృద్ధి పథకాలు అమలు జరిగేచోట జీతాలకు బదులు ఆహార రూపంగా చెల్లింపు అందిస్తారు.

బందరు ఆస్పత్రి అభివృద్ధి పథకం

బందరు, ఏప్రిల్ 22 ఎం గూడెంలోని జిల్లా ప్రధాన ఆస్పత్రిని విస్తరింపజేసి, అన్ని వార్డులు ఒకచోట వుండేలాగా ఆధునిక పద్ధతిలో భవనాలు నిర్మించేందుకుద్దేశించిన విస్తరణ పథకాన్ని కృష్ణాజిల్లా వైద్యశాఖాధికారి శ్రీ హెచ్. ఎం రావు ప్రభుత్వానికి సమర్పించారు ఈ పథకం అమలుకు గాను 80 లక్షలు ఖర్చవుతుందని అంచనా కాని ప్రభుత్వంవద్ద నిల్వలు లేనందున పథకం అమలుకు మొత్తాలు మంజూరు కావటం తెలిస్తోంది

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్, ఈ పథకం గురించి ఒక రూపం ఏర్పాటు చేసేందుకు యీ నెల 10, 17 తేదీలలో యిక్కడ అధికార అవధికారుల సమావేశాలు జరిపారు. ఆస్పత్రి విస్తరణకు తమ అభీష్టంలోని స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించేందుకు మచిలీపట్నం పురపాలకసంఘం తీర్మానించింది.

మంత్రి రాజమండ్రి పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 22 కేంద్ర సమాచారశాఖ మంత్రి డాక్టర్ గోపాల రెడ్డి రాజీనామాతో ఏర్పడిన రాజ్యసభ సభ్యత్వము ఖాళీకి శ్రీ మంతెన వెంకట్రాజు పేరును ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సిఫారుసు చేయనున్నట్లు తెలుస్తోంది ఇటీవలి పార్టీకి ఎన్నికలలో డా॥ గోపాలరెడ్డి కాకలి నియోజకవర్గమునుండి లోక్ సభకు ఎన్నికైనారు.

ఆకాశవాణి నిర్వహించిన అఖిలభారత హిందీపదుల ఎన్నికలలో కేంద్ర సమాచార ప్రాడ్కాస్టింగ్ శాఖ మంత్రి శ్రీ కెజవాడ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

యుగకర్త చిన్నయసూరికాని వీరేశలింగంపంతులు కాదు

శతవార్షిక జయంతి సభలో కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రసంగం

"ఆంధ్రభాషకు వ్యాకరణ వ్యవస్థాపకుడైన మహాపురుషుడుగా తెలుగువారు కీర్తించాలి"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 22

"ఆంధ్రభాషకు వ్యాకరణమనే ఒక వ్యవస్థను నిర్మించినవాడు చిన్నయసూరి నిజానికి ఈ యుగకర్త వీరేశలింగం కాదు చిన్నయసూరి అని శ్రీ నిడదవోలు వెంకటరావుగారు చెప్పినదాన్ని మనము బాగా జ్ఞాపకము పుంచుకోవాలి ఒక జాతిలో పుట్టిన ఒక మహాపురుషుని ప్రతిష్ఠను భగ్నము చేయటానికి ప్రయత్నించడముకన్న ఘోరంలేదని" కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ నిన్న సాయంత్రము ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యాన ఆంధ్ర పారస్వత పరిషత్ ప్రాంగణములో జరిగిన చిన్నయసూరి జయంతి వుత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు

శ్రీ సత్యనారాయణ ఇంకా ఇలా అన్నారు: శ్రీ దువ్వూరి వెంకటరమణశాస్త్రి చిన్నయసూరి ప్రతిభా విశేషములను సూర్చి చేసిన ఉపన్యాసము ఒక మహా పాండిత్యపరిశీలన, ఒక పద్య గద్య గ్రంథ పరిశీలన, బట్టీ గ్రంథముకాని వున్నది అంతా చక్కగా వారు చెప్పినదానికి నేను పరవశుడనై వున్నాను అటువంటి ఉపన్యాసము 'వధూటోపాఖ్యాన భవిష్యతి' శాస్త్రిగారు 700 పుటల గ్రంథాన్ని వ్రాస్తున్నట్లు చెప్పారు ఆ గ్రంథాన్ని ప్రకటించినా దానికి సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షుడుగా ప్రయత్నము చేయగలవని చెపుతున్నాను ఆది ప్రాచీనమైనప్పటు చిన్నయసూరిపై చల్లిన దుష్ప్రచారము అది సత్యప్రాయముగా కడిగి వేయగలదని నమ్ముతున్నారు. జాగరికమైన జాతికి ఒక వ్యవస్థ వుండాలి ఆంధ్రజాతి జాగరికమైన జాతి గనుక ఒక వ్యవస్థ ఏర్పరచుకున్నారు. వ్యవస్థ అనేది లేక పోతే ఒక జాతి ఎక్కడికి పోతుందో తెలియదు ఇల్లు గలవాడు ఎక్కడికి తిరిగినా ఇంటికి తిరిగి వస్తూవుంటాడు ఇల్లు లేనివాడు పత్రాసి అన్ని ఇళ్లూ వాడికే ఆంధ్ర సాహిత్యమునందు వ్యాకరణము అనేది వ్యవస్థ నిర్మాణ లక్ష్యం

అనాదిగా మనకు వ్యాకరణాలు వ్రాసినవారు వున్నారు కవిదండి కృతము చిన్నయసూరి వ్రాసిన వ్యాకరణము ఒక పెద్ద మైలురాయి. ఒక వ్యాకరణవ్యవస్థను నిర్మించినవాడు చిన్నయసూరి అంతకుముందు ఎవరో కొద్ది దోషాలు వున్నాయంటారు వృద్ధి అవుతున్న వ్యవస్థలో దోషాలనుసూర్చి కంకిస్తూవుండక వ్యవస్థను కట్టుదిట్టము చేసుకొని ముందుకు పోవాలి.

'కాళిదాసు అతనితోవాడు తన కావ్యాలలో అపన్ని పేయా మైన శబ్దాలను వాడాడు ఇప్పు మెచ్చినటు వ్యవహరించడం వ్యవస్థ కొరకేనని ఏర్పరచి ముంగి దళ్లలో దాన్ని వుంచడము మన ధర్మాన్ని పరిగా నిర్వర్తించడం అన్నమాట. కవిత రచనలో చిన్నయసూరి చక్కని వ్యవస్థ నిర్మించాడు. మైసూరు, పుదుచ్చేరి, తంజావూరు గ్రంథాలయాల్లోవున్న కవిత రచన గ్రంథాలను చూచి చిన్నయసూరి రచన మచ్చుతునకలని విచిత్రమైన, పరిమరమణీయమైన తెలుగుభాష ప్రభాసించేటట్లు చేశారు. అయిన తెనుగు భాషకు చేసిన ఉపకారము చెప్పతగ్గింది.

ఆంధ్రభాషాసాహిత్యవ్యవస్థ వ్యవస్థాపకుడయిన మహనీయుని గా అతడిని మనము కీర్తించాలి.

శ్రీ దువ్వూరి వెంకటరమణశాస్త్రి, తెనుగుకు వ్యాకరణ అనే పేరు సూరికి తప్ప ఇతరులకు రక్కదని అన్నారు. సూరి వ్యాకరణము విశిష్టాద్వైతసంప్రదాయసంకల్పితము ఏ ప్రతిపాదనను ఉదాహరణ వ్యాజమున హరిదాసు సంకీర్తనమే విపరచ్చుచుండును" అన్నారు.

శ్రీ నిడదవోలు వెంకటరావు సూరి జీవితవిశేషాలను తెలుపుచు శ్రీ వీరేశలింగము యుగకర్త అవడముకంటే, సూరిని యుగకర్త అనడం కాదుంటుందన్నారు.

శ్రీ జడ్డేపల్లి శాంకరగోపాలరావు నీతిధంద్రికలోని సాగసులను గూర్చి ఉపన్యసించారు.

మంత్రి శ్రీ కోటా రంగయ్యశాస్త్రి రావు చిన్నయసూరి జీవితచరిత్ర సహిత హిందూధర్మ సంగ్రహాన్ని ఆవిష్కరించారు.

డాక్టర్ బి. రామరాజు చిన్నయసూరికి తమ స్మారక చిహ్నాన్ని ఏర్పరచాలన్నారు. ఆకొడమీపక్షాన కార్యదర్శి శ్రీ డి. రామానుజరావు అభినందనములు చెప్పారు.

లోక్ సభ ఉపసభాపతి

కృష్ణమూర్తిరావు జైపాల్ సింగ్‌ల పోటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: లోక్ సభలోని ప్రతిపక్ష వర్గాల తరఫున శ్రీ జైపాల్ సింగ్ పేరును ఉపసభాపతి పదవికి ప్రతిపాదించారు ఎన్నిక సోమవారం ఏప్రిల్ 23 వ జరుగుతుంది ఈ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు పేరును ప్రతిపాదిస్తూ శ్రీ రఘువీర్ సింగ్ నోటీసు ఇచ్చారు ఈ పేరు రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ రఘురాయ్ బలపరచారు

పోటీలేకుండా ఎన్నిక జరిపే ప్రయత్నాలు విఫలమైనట్లు తెలుస్తోంది

శ్రీ బలరామ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 22. వ్యవసాయమంత్రి శ్రీ ఎ బలరామరెడ్డి 22 వ తేదీన కాశీఖాన్ నుండి పత్రికీడు ఇల్లి 23 వ తేదీన హైదరాబాద్‌కు తిరిగి వస్తారు

ఆంధ్రుల అభ్యుదయానికి మూలపురుషుడు శ్రీకందుకూరి

విజయవాడ జయంతిసభలో ప్రముఖుల జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 19:

తెలుగునాట అన్ని అభ్యుదయాలకు మూలపురుషుడనీ, సాంఘిక సంస్కరణ, భాషాసేవ, దేశాభిమాన త్యాగదీక్షలలో తన తరువాతితరాలవారికి మార్గదర్శకుడనీ ఇక్కడ జరిగిన 114 వ జయంతిసభలో శ్రీ కందుకూరి వీరేశలింగంకు జోహార్లు అర్పించారు.

శ్రీ వీరేశలింగంగారు మరికొంతకాలం పాటు జీవించివుంటే జాతియోద్యమానికి కూడ ఆయన నాయకత్వం వహించేవారని పలు కర్యక్షత వహించిన సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి వనుమర్తి వరలక్ష్మమ్మ అన్నారు

అభ్యుదయ రచయితల సంఘం, నవ్యభారతి, సమతాసాహితి, సాహిత్య కళాపీఠం, విజయసాహితి ఏర్పాటువారు యీ సభను ఏర్పాటు చేశారు శ్రీ మహీధర రామమోహనరావు స్వాగతం చెప్పారు

ఆంధ్ర మహిళలు వీరేశలింగంగారికి కృతజ్ఞతగా ఋణపడి ఉన్నారనీ, స్త్రీల కోసం ఆయన చేసిన సేవ అజరామరంగా ఉంటుందనీ శ్రీమతి వరలక్ష్మమ్మ అన్నారు అడుగడుగునా తీవ్ర ప్రతికూలాన్ని ఎదుర్కొంటూ ఆయన సాంఘిక దురాచారాలను నిర్మూలించారనీ, ఆయనదగ్గరించి అరోజులో మనిషేనివారంతా ఎన్నో బాధలకు గురి అయ్యారనీ అన్నారు తమ బాల్యజీవితంపై శ్రీ వీరేశలింగం రచనల ప్రభావం వివరిస్తూ తాము ఏ కొంచెం వ్రాసినా అది వారి ప్రభావమే నన్నారు లంచగొండితనం, అవినీతులపై ఆయన సాగించిన పోరాటం యీనాటికీ అనుసరణీయ మన్నారు

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య మాట్లాడుతూ ఏమిత్రమ్ వారి శ్రీ వీరేశలింగం ఎన్నో బాధలు సహించారనీ, అనేక నిందలు, బహిష్కరణలు, అవమానాలను ఎదుర్కొని మరం పేరిట, దేవుడి పేరిట జరిగే అన్యాయాలను ఆయన ఖండించారనీ అన్నారు

శ్రీ మంకర సత్యనారాయణ, శ్రీ మాధవపురి వెంకటరత్నకవినార్లు వీరేశలింగంగారిపై గేయాలను, పద్యాలను చదివారు. శ్రీ పట్టాభిరామారావు తాము రచించిన "నవయుగ నిర్మాత వీరేశలింగం" అన్న పిల్లల పుస్తకాన్ని దేశం కోసం అమ్మువులబడిన దేశభక్తుల స్మృతికి సమర్పణ చేశారు

శ్రీ కంభంపాటి సత్యనారాయణ మాట్లాడుతూ వీరేశలింగంగారు రాజకీయంగా అభివృద్ధికరవాదులేనని, అయితే యిందు కానాటి పరిస్థితులనుబట్టి చూడాలని అన్నారు.

శ్రీయుతులు ఆచంట జానకిరాం, తుమ్మల వెంకట్రామయ్య, పి వెంకయ్య, ఎన్ వి. శేషయ్య, తుర్లపాటి కుటుంబరావు కూడ మాట్లాడారు.

శ్రీ అడుసుమిల్లి పూర్ణచంద్రరావు వందనసమర్పణ చేశారు

గురజాడ వర్ధంతి

అనంతపురం, ఏప్రిల్ 10 స్థానిక బలిత కళా పరిషత్ ఆవరణలో శ్రీ త్యాగరాజ సంగీత సభవారి ఆధ్వర్యమున శ్రీ గురజాడ అప్పారావుగారి వర్ధంతి జరిగినది శ్రీ పి పి నరసింగరావు సభకు అధ్యక్షత వహించారు శ్రీయుతులు మారంపూడి భాస్కరరావు, పి వెంకటాచలం, బంకా వెంకటవుశాస్త్రి, వి ఎస్ శాస్త్రిగార్లు గురజాడకవి చిత్రపటమ వివరించారు శ్రీ డి. మల్లారావు 'గిరీశం' పాత్రాభినయం చేశారు శ్రీ చక్రవర్తి పి ఎస్. వేణుగోపాల్ వందన సమర్పణ చేశారు (స్వ వి)

శ్రీ మేండ్రం, ఏప్రిల్ 20 నిన్న సాయంత్రం సమయంలో నిన్నటి మూలపర్తి ఒక ఏటవాలు ప్రదేశంమండి క్రింకి దిగివస్తున్న ప్రయాణీకులు పడిపోగా 12 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

లండన్ నగరంలో బానిస వ్యాపారం

పాకిస్తాన్ హైకమీషనర్ ప్రకటన

లండన్, ఏప్రిల్ 21 బ్రిటన్‌కు వచ్చే పాకిస్తానీలకు లండన్ విమానాశ్రయంలోని టాక్సీ డ్రైవర్లు బాగా యిబ్బందులు పెట్టి డబ్బు గుంజుతున్నారనీ, అడ్డబోయిన పాకిస్తానీ హైకమీషనరీ కార్యాలయ ప్రతినిధులపై పరుషంగా ప్రవర్తిస్తున్నారనీ ఇక్కడి పాకిస్తానీ హైకమీషనర్ సయ్యద్ యూసఫ్ నేడు ఆరోపించారు

టాక్సీ డ్రైవర్లు పాకిస్తానీలను, వారి వద్ద డబ్బు పరిమితంగా త్రిప్పివిల్లు చెల్లించమని బలవంతంచేయటం, చిరరికి ఆపరోయపరిస్థితిలోఉన్న పాకిస్తానీలను పాటి దేశీయులకు విక్రయించటం జరుగుతున్నదని, కొన్ని సందర్భాలలో పాకిస్తానీలకు వీరిని కొనిపిలుగా విక్రయిస్తున్నారనీ 'న్యూస్ ఆఫ్ ది వరల్డ్' అనే ప్రముఖ పారపత్రిక ఇటీవల వెల్లడించింది.

ఈ బానిసవ్యాపారంలో ఒక్కొక్క వ్యక్తిని రేమండి 25 పౌండ్లకరకూ విక్రయించటం జరుగుతున్నదనీ, విక్రయింపబడినవారు తమను కొన్నవారి సేవ చేయటంద్వారా ఋణవిముక్తులై బయటపడుతున్నారనీ ఈ పత్రిక వెల్లడించింది

ఈ విషయాలను తూర్పు ఇలవుల అనంతర బ్రిటిష్ అధికారులతో సంప్రదించగలమనీ, వారు తగు చర్య తీసుకోగలరని తాము ఆశిస్తున్నామనీ పాక్ హైకమీషనర్ అన్నారు

'మాతృభాషతోపాటు హిందీ ఇంగ్లీషు నేర్వాలి'

ముఖ్యమంత్రి సలహా

హైదరాబాద్, ఏప్రిల్ 20: మాతృభాషగాక ప్రతి భారతీయుడు మరో రెండు భాషలను నేర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు యిక్కడ చెప్పారు అందులో ఒకటి జాతీయ భాష అయిన హిందీ, రెండవది అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషు అయి ఉండాలని ఆయన అన్నారు

జాతీయభాష గూర్చి మన అభిప్రాయాలు ఏమైనా ఇంగ్లీషు ఉండక అప్పుడవి చెప్పారు.

తమ గౌరవార్థము అంజుమన్—యే—తరక్కీ—యే ఉర్దూ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ వ్యవహారము అభిమానించడము సహజమే గాని అది పర భాషా ద్వేషముగా మారకూడదని ముఖ్యమంత్రి అన్నారు.

ఇరియన్ విముక్తికి ప్రధాన నిర్ణయాలు

డా॥ సుబంద్రియో ప్రకటన

జకార్తా, ఏప్రిల్ 21: నేటి ఉదయం జరిగిన ఇండోనీసియా జాతీయ రక్షణ పరిషత్ సమావేశంలో పశ్చిమ యిరియన్ విముక్తికి సంబంధించిన అనేక ప్రధాన నిర్ణయాలు జరిగాయనీ, పశ్చిమ సుమత్రాగాంధాడు సుమిత్రాలోని పాడాన్‌లో జరిగే విన్యాసాలలో అధ్యక్షుడు సుకర్నో ఆ నిర్ణయాలను స్వయంగా వెల్లడించగలరనీ ఇండోనీసియా విదేశాంగమంత్రి శ్రీ సుబంద్రియో నేడు వెల్లడించారు.

మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు - మిత్రదాంపత్యసుఖానికి అనేక కామసూత్రాలు ---- రూ 3 50
యువతి - స్త్రీలను గురించి అనేక కుతూహల విశేషాలు ---- రూ 3 50.
సంతానము - గర్భనిరోధానికి 60 సులభ సులభ మార్గాలు ---- రూ 3 50
విముక్త రహస్యాలు: వ్యాపారంలో అక్షలు సంపాదించే అనేక శాస్త్రదారులు. రూ 6 00
ఉద్యోగదర్శిని - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ 5-00
ఆత్మజ్ఞానము - శరీరానంతరం ఉత్తమము.
గురించిన సలహా ఇస్తే పరిశోధనలు రూ 2-50
పోస్టు ఖర్చులుచిరం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును.
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, తిరిగి

మీ మిరుమిటి లైటెస్సు మీదనే
స్పానిష్ దేశమునకు చెందిన
అక్రిలిక్ ప్లాస్టిక్ షీట్లు
(ACRYLIC PLASTIC SHEETS)
పిం ఓ పి. డి పౌడర్ & లిక్విడ్ తెప్పించుకొనవచ్చును.
దిగుమతి లైటెస్సు గలవారు వెంటనే మాతో సంప్రదించండి.
M/s NOBLE PLASTIC WORKS,
22 Mangesh Shenoy Street, Fort, BOMBAY-1
Phone 261172

నొప్పులను పోగొట్టుకొనుటకు
సారిడన్ 'రోష్' వేసుకోండి!
Saridon
ROCHE PRODUCTS LIMITED
J. BAGNATH DADAJI STREET
BOMBAY
ఒక్క ఒక్క బిళ్ళ చాలును.
ఒక బిళ్ళ అరిడు 15 నుండి పైనుండు సారిడన్ నొప్పులను వెంటనే ఉపశమనము కలిగిస్తుంది అది మూడు విధములుగా పని చేస్తుంది—నొప్పిని పోగొట్టుతుంది. నీరసపడ్డ స్తుంది మరియు నవోత్సాహమును కలిగిస్తుంది తలనొప్పి, ఒళ్లనొప్పి, పంటినొప్పి, జ్వరముగా ఉండుట, హుషారు అస్వస్థతలకు మీరు వాటికి సారిడన్ వేసుకోండి, అది త్వరితముగా, నిశ్చయముగా మరియు నిరపాయముగా ఉపశమనము ఇస్తుంది ఒక సారిడన్ బిళ్ళ పెద్దవారికి పూర్తి హెచ్చు పిల్లలకు ½ నుండి ¼ బిళ్ళ వరకు వాడుము
'రోష్'-తయారు
ఏకైక తయారుదారులు: వాల్టాస్ లిమిటెడ్

మేడమ్ -
మీదే పారపాటు...
మీ వనిలో మీరు చురుకుగా మండుతుంటే గాక మీరు హాయిందర్యవంతులుగూడా — అయినా మీరు ఎదుటవారి మెప్పు పొందలేకపోయారు.
ఆమె 'పాన్పారైజ్డ్' బేబిల్‌గం గుర్తుపే చూచి ఎన్నుకొన్నారో ఆమె పర్ఫెక్ట్ ఎన్నిసార్లు ఉతికినా ఊ విధంగా ఎన్నటికీ కృంగకుండా వుండేది ఆమె విరిత్రంగా కనపించేదిగాదు — నొకరికి పిన్ను వదలవలసిన అవసరం వుండేది కాదు!
మీ ఎలువన తగ్గ వస్త్రపు కొనేలా చూడండి
తలిలుమీద 'SANFORIZED' NEED TO ME
గుర్తు ఉన్నదా అని గమనించండి.
అలా చేస్తే మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ క్రుంగవు!
పాన్పారైజ్డ్ ఆఫ్ క్లాత్ ప్రైవేటు లిమిటెడ్, ఆఫ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ అనే పేరుతో ఇండియా అంతటా ఉత్పత్తి అవుతున్నవి
తయారుదారులు: పాన్పారైజ్డ్ కార్పొరేషన్ 95, పెరీన్ స్ట్రీట్, బొంబాయి-2.
ట్రేడ్‌మార్కు: పాన్పారైజ్డ్-తాత్కాలికపేరు ఇన్‌పారైజ్ ఎగుమతులలో ప్రపంచమైనది ఇది 120 దేశములలో రిజిస్టరు కాబడి వస్తువుగా వున్నది

విజయవాడలో స్టేడియం

శ్రీ గోగినేనిచే 32 వేలు విరాళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 21: విజయవాడలో స్టేడియం నిర్మాణానికి విరాళంగా శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు రూ. 32 వేలకు 'చెక్కు'ను మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకు అందజేశారు. అంతేకాదు మరో రు 10 వేలు విరాళమిస్తానని శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు హామీనిచ్చారు.

స్టేడియమును, తాత్కాలికమును నిర్మించేందుకు మొత్తము రు 2-3 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేయబడినది. పని నిర్మాణపు పని జరుగుతున్నది.

విరాళాన్ని అంగీకరిస్తూ, గతంలో వివిధ సంస్థలు, ఇతర సంస్థలకు ఉదారంగా విరాళాలు యిచ్చినందుకు మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు శ్రీ గోగినేని వారి కుటుంబాన్ని ప్రశంసించారు. స్టేడియం నిర్మాణానికి శ్రీ గోగినేని వెంకటేశ్వర్లను అదర్శప్రాయంగా ఎంచి విరివిగా విరాళాలు యివ్వవలసిందిగా ప్రజలకు మంత్రి విజ్ఞప్తిచేశారు సమావేశానికి హాజరయిన పలువురు పేరులు రాశారు యివ్వదలచిన విరాళాలను ప్రకటించారు స్టేడియం మంటపానికి (పెవిలియన్) శ్రీ గోగినేని కుటుంబ సౌజన్యకర్చిహ్నమైన పేరు పెట్టబడుతుంది స్టేడియం నిర్మాణానికి విరాళాలు ఇవ్వదలసిందిగా శ్రీ అజిత్ సింగ్ కూడా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, లక్షరూపాయలకు విరాళమిచ్చిన వారి పేరు స్టేడియమునకు పెట్టబడుతుందని చెప్పారు

'ప్రస్తుతం మరణశిక్ష రద్దు సాధ్యంకాదు'

కేంద్ర దేశీయాంగ ఉపమంత్రి జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: దేశంలో మరణశిక్షను రద్దు చేయాలని కోరుతూ లోక్ సభలో నేడు శ్రీ రఘునాథ్ సింగ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దేశ వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ బి. ఎన్. కాకార్ సమాధాన మిచ్చిన తరువాత శ్రీ సింగ్ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

ప్రస్తుత పరిస్థితులలో మరణశిక్షను రద్దుచేయడం చాలా హానికరమైన పని అని, దానివల్ల హత్యలు పెరుగుతాయేకాని తగ్గవని శ్రీ కాకార్ చెప్పారు. దేశంలో నేడు ప్రతిరోజూ 10 మంది హత్యలు జరుగుతున్నాయని చెప్పారు.

ఈ తీర్మానంపై జరిగిన చర్చ హానికరమైనదని, ప్రస్తుతం ఆ సిమిషన్ వారు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సు కమిటీ కోడ్ సు - మార్చే విషయంలో సమాలోచనలు జరుపుతున్నారని మంత్రి చెప్పడం జరిగింది. ఇంతకుముందు తీర్మానంపై జరిగిన చర్చలో చాలామంది సభ్యులు మరణశిక్షను రద్దుచేసే ప్రతిపాదనను సమర్థిస్తూ మాట్లాడారు. కొంతమందిమాత్రం వ్యతిరేకించారు.

మంత్రి సమాధాన మిచ్చిన అనంతరం శ్రీ రఘునాథసింగ్ తమ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

రాష్ట్రవార్తలు

హిందూ కాలేజి హైస్కూల్ శతవార్షికోత్సవం

గుంటూరు, ఏప్రిల్ 10: స్థానిక హిందూ కాలేజి హైస్కూలు శత వార్షికోత్సవము నిన్న అతి వైభవముగా జరిగినది

ఉదయం పాటశాల పాలకవర్గ కార్యదర్శి శ్రీ తూములూరి నాగభూషణం పతాకావిష్కరించారు. జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఏ శరభాచారి మాట్లాడుతూ పద్మనుముల ఆలవరమకొని పాటశాలకు కీర్తి ప్రతిష్ఠలు తేవాలని ఉద్బోధించారు. తరువాత జరిగిన ఉపాధ్యాయుల, విద్యార్థుల తల్లి దండ్రుల సమావేశములో మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లి దండ్రులకు నిస్వార్థ సంబంధముండాలని, విద్యార్థులవసమస్యలను వారు తరచు చర్చిస్తుండాలని శ్రీ శరభాచారి అన్నారు

సాయంత్రం జరిగిన శత వార్షికోత్సవ సభకు విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు మ్యాచులు పాలకవర్గాధ్యక్షుడు శ్రీ పిఏ ఆంజనేయులు సభను ప్రారంభించారు పాటశాల వార్షిక నివేదికను హెడ్మాస్టర్ శ్రీ కనుల హనుమంతరావు, ఉపాధ్యాయబృంద నివేదికను శ్రీ వాగకోటేశ్వరరావు సమర్పించారు, విద్యార్థి సంఘం తరపున కూడా నివేదిక సమర్పించబడినది పాటశాల పాలకవర్గ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం సీతారామస్వామి బహుమతి ప్రదానం చేశారు. తరువాత వినోద కార్యక్రమంతో సభముగిసింది (స్వ వి)

శ్రీ ముఖలింగేశ్వర ఆలయ పునరుద్ధరణ

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 12: శ్రీ ముఖలింగేశ్వరాలయ పునరుద్ధరణ సంఘం గత 10వ తేదీన సమావేశమై, అతి ప్రాచీనమైన శ్రీ ముఖలింగేశ్వరాలయమును పునరుద్ధరించుటకు, ఆలయంలో యాత్రికుల సౌకర్యార్థము నివాస భవనాలు నిర్మించుటకు తీర్మానించింది ఇందుకుగాను జిల్లాలోని, రాష్ట్రంలోని ధార్మికులమండి విరాళాలు సేకరించుటకు కూడా సంఘం తీర్మానించింది.

శ్రీ రామలీలా మహోత్సవాలు

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 12: రాజాంలో వెంకటేశ్వర బన్సు వర్తమానారు రాజాం వాస్తవ్యులనుండి, సంఘాలనుండి వసూలు చేసిన విరాళాలతో 5 వ తేదీనుండి శ్రీరామలీలా మహోత్సవాలు వైభవంగా జరిపారు. శ్రీ వంతుల్కుమార్ బృందము పౌరాణిక ప్రదర్శన లిచ్చింది

శ్రీకాకుళంలోని రామ మందిరంలో శ్రీరామలీలా మహోత్సవం అతి వైభవముగా జరిగినది. స్థానిక ప్రముఖులంతా ఈ మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ప్రతి దినము పేదలకు అన్నదానము జరిగింది.

తాడికొండ పరిసరాల్లో మశూచి తగ్గుముఖం

తాడికొండ, ఏప్రిల్ 11: తాడికొండ పరిసర గ్రామాల్లో యిటీవల విజృంభించిన మశూచివ్యాధి ఆరోగ్య శాఖ ప్రత్యేక సిబ్బంది కృషివల్ల అదుపులోనికివచ్చినట్లు తెలుస్తున్నది.

పడమూరులో 18 మందికి, రావెలలో 6 గురికి, వైకుంఠపురంలో 4 గురికి, మారెడుకలో నొకరికి యీవ్యాధి సోకి తిరిగి వారందరూ కోలుకున్నట్లున్నా, కర్లపూడిలో ముగ్గురికి సోకి యిద్దరు మరణించినట్లు ధరణికోటలో 11 మందికి సోకి యిద్దరు మరణించినట్లు తాడికొండలో 87 మందికిసోకి పలువురు మరణించినట్లు తాడికొండ పంచాయతీ వైద్యాధికారి హెల్త్ ఇన్స్పెక్టరు శ్రీ ఎం.వి. పత్తార్ తెల్పారు. (స్వ. వి.)

71 ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణం పూర్తి

చిత్తూరు, ఏప్రిల్ 17: పశ్చిమ పీడు శాలూకాలో 1961-62 లో 71 ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణము పూర్తయిందని, ఈ భవనాల నిర్మాణం వల్ల మిగిలిన డబ్బుతో రామగిరి, వెంకటాపురాలకండ్రిగ, బొజ్జవారికండ్రిగలోని పాఠశాలల భవనాల నిర్మాణం పూర్తి చేయబడిందని, ఒక్కొక్క స్కూలుకు ఒక బీరువా కూడా, ఒక బల్ల, ఒక కుర్చీ, బ్లాక్ బోర్డు సమకూర్చబడినవని ఈ నెల 13 వ తేదీన సత్యవేడులో జరిగిన 'సత్యవేడు ప్రత్యేకాభివృద్ధి సంఘం' సమావేశములో చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ బి. కె రావు చెప్పారు సమావేశానికి కలెక్టరు అధ్యక్షత వహించారు.

(స్వ వి)

విక్రమోర్వశీయము గ్రంథావిష్కరణ

తాళ్ళూరు, ఏప్రిల్ 19. శ్రీ కోకర్ల కొండలరావుచే రచింపబడిన 'విక్రమోర్వశీయము' అనే ఆంధ్రీకరణ గ్రంథమును శ్రీ బుద్ధవరపు మహాదేవకవి యిటీవల ఆవిష్కరించారు శ్రీ కందూరి రామ వెంకట సత్యనారాయణ సదస్యులకు స్వాగతం చెప్పారు. ఈ కృతిభర్త శ్రీ పందూరి రాఘవశాస్త్రి (స్వ వి)

నేతి సీతారామయ్య మృతి

తెనాలి, ఏప్రిల్ 20: తెనాలి వాస్తవ్యులు శ్రీ నేతి సీతారామయ్య ఈ నెల 7 వ తేదీ మరణించారు. వీరికి భార్య, ముగ్గురు కుమార్తెలు వున్నారు (స్వ వి)

శ్రీశైల దేవస్థానబస్సు సర్వీసు వర్కర్ల యూనియన్

కర్నూలు, ఏప్రిల్ 13: శ్రీశైల బస్సు సర్వీసు కార్మికులందరూ 9 వ తేదీ ఉదయం శ్రీశైలంలోని తిరుమల తిరుపతి దేవస్థాన ప్రాంగణంలో సమావేశమై, సదస్సు సంఘమును స్థాపించుకున్నారు సమావేశానికి భారతజాతీయ రెడ్ యూనియన్ కాంగ్రెసు, కర్నూలు విభాగం కార్యదర్శి శ్రీ ఏ ఎస్ కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు

తమ సంఘమును జాతీయ రెడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధం చేయాలని వెంటనే రిజిస్టర్ చేయించాలని సమావేశము తీర్మానించింది.

బందరు ప్రయాణికుల సంఘం విజ్ఞప్తి

బందరు, ఏప్రిల్ 20: బందరు ప్రయాణికులసంఘం యిటీవల శ్రీ ఎస్ వి గోపాలరావు అధ్యక్షతన సమావేశమై ముచిలీపట్నంనుండి గుంటూరుకు నేరుగా బస్సులు బస్సులను ప్రయాణికుల అందుకు తెందుకు వీలుగా ముచిలీపట్నం నుండి బయలుదేరే మొదటి ట్రిప్పు ఎక్స్ ప్రెస్ బస్సును మరింత ముందుగా బయలుదేరేట్లు చూడాలని, బస్సుల నిర్ణీతవేళకు ప్రకారము నడిచేట్లు చూడవలసిందనిరోడ్డు రవాణాసంస్థకు విజ్ఞప్తి చేయుటకు తీర్మానించింది.

గుడివాడలో మంత్రులకు పౌరసన్మానం

గుడివాడ, ఏప్రిల్ 12 ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్యశాఖామాత్యులు శ్రీ మంతెన జా జ. శేషరాయప్రసాద్ గార్కి, సమ్యపాన నిషేధమంత్రి శ్రీ మేకా రంగయ్య అప్పారావుగార్లకు గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ పౌర సన్మానం సమర్పించింది. ప్రార్థనా సంతరం, మునిసిపల్ ఛైర్మన్ శ్రీ కోగంటి రాజాబాబయ్య తమ స్వాగత ప్రసంగాలను గౌ॥ మంత్రులకు సమర్పిస్తూ, తరువాతి 1959 మంగళగిరి ఈ మునిసిపాలిటీలో ఆరోగ్యశాఖాధికారి లేరనియు, పంటకే ఒక ఆరోగ్య శాఖాధికారిని నియమించవలసినదని గాను, ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రస్తుతం వున్న 80 పడకలకు మరి 80 పడకలకు పెంచి కల్పించవలసిందని, ఒక లేడీ డాక్టరునుకూడా నియోగించవలసినదిగా కోరారు. ఈ విషయము పరిశీలించి త్వరలో తగుఏర్పాటు చేస్తానని ఆరోగ్యమంత్రి చెప్పగా, సభ్యులకు తమ కృతజ్ఞతను తెలిపివచ్చారు శ్రీ యస్. ఆర్. అప్పారావు గారు మాట్లాడుతూ ఈ జిల్లాలో అన్ని విషయములలో ముందంజ వేసింది గుడివాడఅని, పౌరులకర్తలు సమైక్యతతో ప్రజాహిత కార్యములను, బహిరంగ ధియేటరు మంచిపార్కులు విద్యా సంస్థలఅభివృద్ధి మొదలగు పాటిత్రైకృషి చేయాలని లేక రాజకీయ జీవితం వృథా అని చెప్పి తమ కృతజ్ఞతను తెలిపివచ్చారు

మంత్రులకు లింగవరం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కొండపల్లి కృష్ణారెడ్డి, శ్రీ యస్. బసవలింగారావు, శ్రీ పి వెంకటారావుగార్లు కే సీ టి లింగ నిచ్చారు ప్రథమంగా ఈ యిద్దరు మంత్రుల పర్యటన ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఆనందోత్సాహాలను కల్గించింది (స్వ. వి)

మంత్రి శ్రీ పల్లంరాజుకు సన్మానం

కాకినాడ, ఏప్రిల్ 20: ఆంధ్రప్రదేశ్ ఆటవిశాఖామాత్యులు శ్రీ ఎం. పల్లంరాజు యిటీవల కాకినాడ వచ్చినప్పుడు సందర్భంలో స్థానిక 'సాహిత్య సంఘం' వారు సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు డా అక్కిరాజు సుబ్బారావు అధ్యక్షత వహించారు అసోసియేషన్ కార్యదర్శులు శ్రీ పి ఎస్. శ్రీనివాసరావు, డా అమ్మన్న పంతులు వందనసమర్పణ చేశారు (స్వ వి)

శ్రీ బి. పుల్లారెడ్డికి సన్మానం

కోవెంకుంట్ల, ఏప్రిల్ 16: గత 3 సంవత్సరాలు యిక్కడ తాలూకా వ్యవసాయ శాఖాధికారిగా ఉండి, యిప్పుడు ప్రొద్దుటూరుకు బదిలీ అయిన శ్రీ బి. పుల్లారెడ్డి గౌరవార్థం నిన్న రాత్రి తాలూకా వ్యవసాయశాఖ సిబ్బంది విందుచేశారు. రైతు శ్రీ జ కొండారెడ్డి అల్పాహారమందు నిచ్చారు.

మున్సిపల్ కౌన్సిళ్ల గడువు పొడిగింపు

కమ్యూనిస్టు యూనిటి సెంటరు విమర్శ

కాకినాడ, ఏప్రిల్ 20: రాష్ట్రములోని మున్సిపల్ కౌన్సిళ్ల గడువు పూర్తి అయినతోడనే ఎన్నికలు జరిగించాలని, వాటి కాలపరిమితిని పొడిగించడము ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమని, మూతన మున్సిపల్ బిల్లు ఆమోదించబడిన తరువాత ఎన్నికైన కౌన్సిళ్లకు వర్తించాలి కాని, గడువుపూర్తయిన కౌన్సిళ్లకు కాలపరిమితి పొడిగించరాదని ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ యిటీవల యిక్కడ జరిగిన కమ్యూనిస్టు యూనిటీ సెంటరు సమావేశము తీర్మానించింది పార్టీ సభ్యులకు సుశిక్షిత రాజకీయ పరిజ్ఞానంకలుగా తర్ఫీదు యిచ్చుటకు కార్యక్రమం ఆమోదించబడినది

శ్రీ వేంకటేశ్వర పశుప్రదర్శనం

మంత్రి శ్రీ ఆలపాటిచే ప్రారంభం

తెనాలి, ఏప్రిల్ 20: శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 13 వ తేదీ ఉదయం యిక్కడ శ్రీ వెంకటేశ్వర పశుప్రదర్శనమును మున్సిపల్ పరిపాలన శాఖామాత్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ప్రారంభించారు. మంత్రి ప్రదర్శనశాల పక్కకు రాగానే ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ యువ్వాడ ఉమామహేశ్వరరావు పుష్పమాల వేసి స్వాగతం చెప్పారు. కానసమాప్యుడు శ్రీ లక్ష్మారెడ్డి ప్రదర్శనంలో జండా ప్రతిష్ఠన గావించారు ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ డి మృత్యుంజయుడు అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ ఆలపాటి మాట్లాడుతూ పశు సంరక్షణ రైతు జీవితంలో ప్రధాన మైనదని, వ్యవసాయాభివృద్ధికై రైతుకు ఎక్కువగా సహాయపడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆలోచిస్తున్నదని అన్నారు. అధ్యక్షుడు శ్రీ దేవభక్తుని మృత్యుంజయుడు వందనసమర్పణ చేశారు

వసతి గృహ, ధర్మశాల శంకుస్థాపన

మధ్యాహ్నం 3 గం॥ శ్రీ మంటా రామమయ్య చౌదరి కమ్మ విద్యార్థి వసతి గృహానికి, ధర్మశాల నిర్మాణానికి మంత్రి శ్రీ ఆలపాటి శంకుస్థాపన చేశారు మంత్రికి శ్రీ జ అంజయ్య స్వాగతం చెప్పి, సన్మానించారు. (స్వ. వి)

అగర్బత్తి కేంద్రం ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19: దారుషఫాలో బల్కెట్టాఖేట్‌వద్ద శ్రీ పంచేమ సంఘం తాలూకు అగర్బత్తి కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

మాజీమంత్రి శ్రీమతి మనూమాబేగం, యూ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీమతి మహాయార్జంగ్ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ మండలి నగరంలో నిర్వహిస్తున్న ఎనిమిది విభాగాలను ముఖ్యమంత్రి చూచారు. వీటిలో ఆరు టైలరింగులు, రెండు దర్జీషాపులు

భారత సాంఘిక సంక్షేమ మండలి తయారుచేసిన పథకం క్రింద 136 మంది స్త్రీలు పనిచేస్తున్నారు మరో 36 మందికి శిక్షణ యిస్తున్నారు.

ముఖ్యమంత్రి భారత సాంఘిక సంక్షేమ మండలి ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు విద్యామంత్రి అయిన శ్రీ పి. వి జి. రాజు యీ మండలి కృషికి జోహార్లు అర్పించారు మండలి ఆంధ్రప్రదేశ్ శాఖ ఉపాధ్యక్షురాలు శాసన సభ్యురాలు అయిన శ్రీమతి రోడా మిస్త్రీ సేవను వారు ముఖ్యంగా ప్రశంసించారు.

స్త్రీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయాబుద్దీన్ అహ్మద్‌ఖాన్ స్వాగతం చెప్పారు శ్రీమతి జకీయా అలం ఖుంద్ కూడా మాట్లాడారు.

కారెపాకం పాఠశాల నూతనభవన ప్రారంభం

కారెపాకం, ఏప్రిల్ 20: పై స్కూలు మాతమ భవనానికి ఈ నెల 12 వ తేదీన చిత్తూరుజిల్లా, కలెక్టరు శ్రీ బి. కె రావు ప్రారంభోత్సవం చేశారు సభకు శ్రీ టి బాలకృష్ణన్ (ఎం ఎల్ ఎ) అధ్యక్షత వహించారు. శ్రీ ఇ. వేణుగోపాలరెడ్డి పతాకోత్సవం జరిపారు శ్రీ పి వెంకటేశ్వర్లు స్వాగత సన్మాన పద్యాలు చదివారు శ్రీ ముద్దుకృష్ణయ్య వందన సమర్పణ చేశారు

సదాఖత్ ఆశ్రమంతో ప్రసాద్ సాన్నిహిత్యం

పాట్నా, ఏప్రిల్ 22: ప్రస్తుతము భారత రాష్ట్రపతిగా పదవీవిరమణ చేస్తున్న డా॥ రాజేంద్రప్రసాద్ మరొక నెలలోజుల్లో సదాఖత్ ఆశ్రమానికి చేరుకోబోతున్నారు పరమ పవిత్రమైన గంగానదికి దక్షిణతీరాన చుట్టూరా మామిడితోపులతో, నిర్మలమూ, నిశ్చలమూ అయిన పరిసరాలమధ్య నెలకొనివున్న యీ ఆశ్రమం రాష్ట్రపతిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నది.

రాష్ట్రపతితోపాటు వారి సిబ్బంది కూడా ఇక్కడ రాజ్ భవన్‌కువచ్చి ఒకటి రెండురోజులాగి అంటారు ఆశ్రమానికి ప్రయాణమై వెళ్ళడానికి రాష్ట్రపతికి వారు సహాయం చేస్తారు. హార్డింజ్ పార్కు సేవన్‌నుంచి ప్రత్యేక రైలులో ఆశ్రమానికి చేరుకుంటారు.

బంకీపూర్ దిఘావూర్ స్టేషన్ల మధ్య పాట్నా దరిదాపుల్లోవున్న యీ సదాఖత్ ఆశ్రమం ఒకానొకప్పుడు స్వర్గీయ మౌలానా మజహరుల్ హక్ (1866-1930) స్వాతంత్ర్యసందేశాలకు నిలయంగా వుండేది. శ్రీ హక్ 1920 ప్రాంతాలలో మహాత్మాగాంధీ సహాయనిరాకరణోద్యమానికి బీహార్ లో పౌరధ్యక్షం వహించి, ఉన్నతశ్రేణికి చెందిన జాతీయవాదిగా కీర్తిగడించారు. వారి ఈ ఆశ్రమం పంథాపకులు. 'తివదశీ' పత్రికాదానిని త్యజించి, ఒక 'ఫకీరు'గా యీ ఆశ్రమంలో గడిపారు

దుస్తులు అతివాజాకుగా ధరించడంలో పాటిఅనిపించుకున్న శ్రీ హక్ ఆశ్రమాన్ని స్థాపించగానే తివపాశ్చాత్య దుస్తులన్నింటినీ ఒకయాలకు విసిరి ఖద్దరు బట్టలను ధరించారు. సదాఖత్ - ఆశ్రమంనుంచి శ్రీ హక్ పాంపాదకత్వాన 'మాతృభూమి' అనే పత్రిక వెలువడింది.

1920 వ సంవత్సరంలో డా॥ రాజేంద్రప్రసాద్, వారి రాజకీయ అనుచరులు ఆశ్రమంలో ప్రవేశించి, స్వాతంత్ర్యోద్యమాలను నడిపించారు.

రాజకీయ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నందువల్ల ప్రభుత్వ రహస్య పరిశోధనశాఖవారు ఈ ఆశ్రమంపై ఒక కన్నువేసి వుంచారు. 1932 లోను, 1942 లోను పోలీసులు ఆశ్రమాన్ని స్వాధీనపరచుకొన్నారు. ఆశ్రమాన్ని నీలు చేసిన తిరిగి అత్యంత విలువయిన కొన్ని పత్రాలను జాగ్రత్త చేసినట్లు తెలిసింది.

1942 'క్విట్ ఇండియా' ఉద్యమం సందర్భంలో డా॥ ప్రసాద్ ను జబ్బులో బాధపడుతూండగా పోలీసులు అరెస్టు చేసి, బంకీపూర్ జైలుకు పంపించారు. అదేసమయంలో శ్రీ సెహ్రూ, మహాత్మాగాంధీ వంటి కాంగ్రెసు అగ్రనాయకులను అహమ్మద్ నగర్ కోటలో నిర్బంధించారు

ఎట్టకేలకు స్వాతంత్ర్యోద్యమం ఫలించింది. దేశానికి స్వాతంత్ర్యం సంప్రాప్తమయింది కాంగ్రెసునాయకులందర్నీ విడుదలచేశారు జైలునుంచి విడుదలయిన డా॥ ప్రసాద్ ఇంకా అనారోగ్యంగానే వున్నారు '1947 లో ఆయన శాసనశాస్త్రీయ ప్రభుత్వంలో చేరారు.

సదాఖత్ ఆశ్రమం పూర్తిగా పునర్నిర్మించారు. ప్రస్తుతం రాష్ట్రపతిగా పదవీ విరమణచేసి, శేష జీవితాన్ని ఆధ్యాత్మిక చింతనలో గడుపదలచుకున్న వృద్ధ రాజనీతిజ్ఞుడు డా॥ రాజేంద్రప్రసాద్ ను దర్శించడానికి పలువురు ఆశ్రమానికి విచ్చేయు అవకాశం అందుకు అన్నివసతులూ కల్పించారు

దశాబ్దన్నరపాటు డా॥ రాజేంద్రప్రసాద్ ఆశ్రమాన్ని విడిచియున్నారు. ఈలోగా ఆశ్రమం పరిసర ప్రాంతాలు మారిపోతూ వచ్చాయి ఒకప్పుడు ప్రశాంతికి ప్రతిబింబంగా నిలచిన పరిసరాలు ఈనాడు పట్టణ వాతావరణంతో నిండివున్నది. చుట్టూరా రహదారులతో, బస్సుల రాకపోకలతో, జనసందోహపు కూడాలితో ప్రశాంత వాతావరణం కరువయింది. అయితే పన మధ్యలో వుండడంవల్ల శేష జీవితంలో ఆశ్రమం చల్లగా వుండవచ్చును.

కాంగ్రెసు అగ్రనాయకులకు డా॥ రాజేంద్రప్రసాద్ ప్రాధాన్యత మిస్తారు.

ప్రభుత్వ వ్యాపార రంగాల సంబంధం

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 21: ప్రభుత్వ రంగానికి వ్యాపార రంగానికి స్పర్థ లేదనీ, ఒకదాని కొకటి అనుబంధ వ్యవస్థలే నని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న రాత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మహామండలి సమావేశములో మాట్లాడుతూ ఈ రెండు వ్యవస్థలు కలిసి పనిచేసినప్పుడే దేశము స్వయం సమృద్ధము అవుతుందని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

అత్యవసరమైన వస్తువుల కోసము ఇతరులమీద ఆధారపడినంతకాలం దేశము ముందుకు పోజాలదని కూడా ఆయన అన్నారు

మధ్యప్రదేశ్ సాంస్కృతిక బృందం గుంటూరులో ప్రదర్శనం

(స్వకీయ విశేషము)

గుంటూరు ఏప్రిల్ 12 భారత ప్రభుత్వంవారు నిర్వహిస్తున్న అంతర్రాష్ట్రీయ సాంస్కృతిక సమైక్యత పథకం క్రింద మధ్యప్రదేశ్ సాంస్కృతిక బృందం వారు ఆంధ్రదేశ పర్యటన సందర్భంలో గుంటూరు పట్టణంలో తమ ప్రదర్శనం యిచ్చారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం వారు పంపిన యీ బృందానికి గుంటూరు పట్టణ కళాకారులు హృదయ పూర్వక స్వాగతమిచ్చారు

పౌర సంబంధాల శాఖవారు ఏర్పాటు చేసిన యీ ప్రదర్శనమునకు ప్రారంభోత్సవము చేస్తూ జాయింటు కలెక్టరు శ్రీ ఎస్. నారాయణస్వామిగారు ఒక రాష్ట్రమునుండి మరొక రాష్ట్రమునకు సాంస్కృతిక బృందములు పర్యటన చేయటం ఎంతైనా అవసరమని, యీ పర్యటనల ద్వారా దేశ సమైక్యత పెంపొందుతుందని సాంస్కృతిక సమైక్యత ద్వారా దేశ ఐక్యత సుస్థిరం కాగలదని స్పష్టం చేశారు.

ధూమకేతు అను హిందీనాటకం రసవత్తరంగా ప్రదర్శింపబడింది ఈ నాటక ప్రదర్శనలు శ్రీ రాహుల్ బాగారు ఈ నాటకములో నటించిన నటులందరు ఔత్సాహిక నటులే కనుక శేషం నాటక కళయందు అభిరుచిగల చేతనే అనేక కష్ట నష్టాలకోర్చి యీ పర్యటనలో పాల్గొన్నారని విశదీకరించారు.

పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టరులు శ్రీ రంగనాథన్, కె. సుబ్బారావుగారలు యీ ప్రదర్శనకు తగు ఏర్పాట్లు చేశారు, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు శ్రీ జ నరసింహమూర్తిగారు వందన సమర్పణ చేశారు.

చాడేపల్లి సమితి స్థాయీ సంఘం

చిత్తూరు, ఏప్రిల్ 20: చిత్తూరు జిల్లా, చాడేపల్లి పంచాయితీసమితి ప్రత్యేక సమావేశము, సమితి అధ్యక్షుడు శ్రీ కె వి. పతి అధ్యక్షతన ఖుటీపల జరిగినది సాంఘిక సంక్షేమ కార్యక్రమాన్ని అమలు జరిపేందుకుగాను క్రింది వారిని 3 వ (బి) స్థాయీ సంఘానికి ఎన్నుకోవడమైనది

శ్రీయుతులు ఎన్ వెంకటస్వామి, టి. ఎల్లన్న, జి సోబులేనయ్య, పి. మునివెంకటప్ప, కె సీతారామయ్య, జి. జయరామ నాయుడు.

వర్షంవల్ల బస్సు రాకపోకలకు ఇబ్బంది

బందరు, ఏప్రిల్ 13: నేటి ఉదయం ఉరుములతోటి వర్షం కురిసినందున మెయిన్ రోడ్డు కోనేరు ప్రాంతం అతమయంగా వున్నది. విజయవాడనుండి వచ్చే బస్సులు ఉదయం 11—30 వరకు రాలేదు. పొమరులో కూడా వర్షం కురిసి, తాత్కాలికోపయోగార్థం వేసిన మట్టిరోడ్డు పాడయి పోయినందున బస్సులను అక్కడ ఆపివేసినట్లు తెలుస్తోంది

ప్రసాద్ సలహా సంప్రదింపులు లభ్యం కావడమ్మ. అయితే రాజకీయ కార్యకలాపాలతో ఎట్టి సంబంధమూ పెట్టుకోరు. నిర్మాణాత్మక కార్యకలాపాలకు డా॥ రాజేంద్రప్రసాద్ ప్రాధాన్యత మిస్తారు.

పనుబిగ్గుళ్ల బాధ మరియు దంతక్షయముల నివారణగురించి ఆశ్చర్యకరమైన వార్తలు

అయాచితమైన ప్రశంసా జాబులు ఫోర్‌హన్స్ యొక్క ఆమోఘ విలువను ఋజువుపరచు చున్నవి

"ఇప్పుడు నా వయస్సు 55 ఏళ్లు" నా పళ్లన్నియు కడకట గట్టిగా ఉన్నవి ఉన్నవి కాని 1943 లో-పైన పరిచయం క్రింద గల—మరుని పళ్లన్ను, కోరలన్ను, కడకలూ గట్టిగా లేకయుండెను అని పోలపిపేసి కని చేను తలంచితిని. 1943 లో ఒక నాడు ఫోర్‌హన్స్ టూత పౌడరు గురించి చదివి అని చేను తానిని వాడ నారంభించితిని ఫోర్‌హన్స్ నా పళ్లను కడిలించి నాటి కడకలెండా గట్టిగా ఉండునని, అని ఇప్పుడు చేను అనుభవించగా చెప్పుచున్నాను "

"నేను నర్వదా ఫోర్‌హన్స్ ఔషధ యోగమును నిర్ణయించితిని" నా పద్దతిపన్ను రోగంతో తమ పళ్ల బాధపడుచుగాని లేక పనిచిగిల్లి బాధపడుచుగాని తెలిపినప్పుడల్లా తమ టూత పౌడరు నిర్ణయమునకు వారు సర్వదా నాకు కృతజ్ఞులై యున్నారు నాకు రోగంతో సమానం ఫోర్‌హన్స్ వాడుచు చేను ప్రోత్సహించితిని నా టూత పౌడరాయమునకు పన్నే అనేక మంది తమ పిల్లలకు ఫోర్‌హన్స్ / వాడుచున్నారు "

"నాకు అనుభవనీయంగా అపారమైన మహోపకారం లభించింది" ఫోర్‌హన్స్ టూత్ పేస్టు వాడుటవల్లనే, ఫోర్‌హన్స్ పన రిగిల్లకు మందోషధాలు అని ఇంతకు ముందు మా తండ్రి చెప్పగా విన్నయుండిని. కడకలగుణంగా, నాకు పనిలిగుడి వాడ ప్రారంభించినగానే మా తండ్రి వలెనే క్లుప్తికి తెప్పించాని ఫోర్‌హన్స్ వాడ విన్న ఇంతకాలంనుండి అప్పటి నాగాయుత చేను ఫోర్‌హన్స్ వాడుచున్నాను "

ఫోర్‌హన్స్ దంత వైద్యవిశేష తయారుచేయబడిన టూత్ పేస్టు

GEOFFREY MANNERS & CO. LTD.

మీ సరకులను తొందరగా అందజేయడానికి



క్విక్ ట్రాన్సిట్ సర్వీసు



ఈనాటి వైతన్యవంతమైన ఆర్థిక వ్యవస్థలో ప్రతిష్ఠంభనలకు స్థానంలేదు. తక్షణం వాటిని పరిష్కరించి, తొలగించడంద్వారా ఉత్పత్తిని, అభివృద్ధిని అవి కుంటువరచకుండా చూడాలి.

రైల్వేలు మీకు అందిస్తున్న త్వరిత రవాణా సౌకర్యము (క్విక్ ట్రాన్సిట్ సర్వీసు)ను వినియోగించుకొని మీ సరకుల రవాణాప్రణాళికలో యేర్పడుతున్న ప

రాష్ట్రమంత్రివర్గ సమస్య పరిష్కారానికి శ్రీ శాస్త్రి కృషి

నెహ్రూను సంప్రదించి నేడో రేపో తగిన సూచనలు చేయగల అవకాశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 21 ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ ప్రతిష్టంభన స్వయ పోరములో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మరి ముఖ్యమంత్రి శ్రీ బక్షీ గులాం మహమ్మద్ అభిప్రాయాలను కూలంకషముగా తెలుసుకున్న మధ్యవర్తి, కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడో రేపో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతో విషయాలు పరిష్కారమయినట్లు చేయుమన్నారని ఇక్కడకు అందిన సమాచారాన్ని బట్టి రూఢిగా తెలుస్తోంది.

మరి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కమతోబాటు మరి ఇద్దరికి మంత్రివర్గములో స్థానము ఇవ్వాలని, అల్పసంఖ్యాకవర్గపభా కాంగ్రెసు పక్షములో సామరస్య వాతావరణము, మంత్రివర్గములో వీలాల ప్రాతినిధ్యత ఏర్పడగలదని తెలుపుతున్నట్లు చెపుతున్నారు పార్టీలో ఒక బలమైన విభాగానికి న్యాయమైన ప్రాతినిధ్యము లేనివాడు అది పక్షమత్తియనుతో పనిచేయడానికి ప్రతిబంధకము కాగలదని అందువల్ల ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గమును విస్తరించి వీలాల ప్రాతినిధ్యతపై ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

ఇచ్చిపుచ్చుకోనే ధోరణిన సామరస్యసాధనకు తాము సిద్ధమేగాని మరి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యనుండు తన ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఎట్టి షరతులేకుండా మంత్రివర్గములో చేరవలసి చేరితే ఒకసారి గడచిన సరోజినిని భర్తరుతాటుచేసే వ్యవహారము చూస్తామని శ్రీ లాల్ బహదూర్‌కు ముఖ్యమంత్రి నివేదించినట్లు తెలుస్తున్నది శ్రీ సంజీవయ్య చేరిక సరోజినిచేరికలో ముడిపెట్టరాదని శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయముగా చెపుతున్నారు.

ఒకవేళ శ్రీ సంజీవయ్యకు ఇక్కడ మంత్రివర్గములో చేర ఇష్టము లేకపోతే ఆ పంగతి త్వరలో చేర్చి కేంద్రములో సహాయమంత్రిగా చేరవచ్చని అయనకు చేయబడిన ప్రతిపాదనను ఇష్టమైతే అంగీకరించవచ్చునని ముఖ్యమంత్రి అన్నయాయులు అంటున్నారు.

ఏది ఏమైనా ఈ ప్రతిష్టంభన ఈ విధముగా కొనసాగడము శ్రేయస్కరము గాదని అంతా వ్యక్తపరుస్తున్నారు.

రాజమండ్రిలో స్త్రీ హత్య

ఒకరి అరెస్టు

రాజమండ్రి, ఏప్రిల్ 18 :—

రాజమండ్రి మెరకవీధిలో కాపురముంటున్న సూరపరెడ్డి సావిత్రి అనే ఆమె 15వ తేదీ రాత్రి 7½-8 గంటల మధ్య పిల్లలెత్తుకొని తన యింటిముందు వీధిలో నిలబడివుండగా ఎవరో ఒక వ్యక్తి ఆమెను కత్తితో పొడిచి పారిపోయాడట. ఆమె అక్కడి కక్కడే పడి చనిపోయింది. పిల్లకు కూడా గాయం తగిలింది. సావిత్రి వయసు 22-23 ఏండ్లు.

మొదటి టవున్ పోలీసు సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ రాఘవరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పి ఎస్ ఆర్. శర్మ గారు నేరం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, ఆమెను పొడిచిన కత్తి, దుస్తులు వగైరాలు పట్టుకొని ఇనుపుల అప్పల స్వామి అనే వ్యక్తిని అరెస్టుచేశారు పాత పగ ఏదో ఈ నేరానికి కారణమని భావించబడుతోంది. (స్వ వి)

నిర్మాణ వ్యయాలపై సలహా సమితి

ప్రణాళికాసంఘంలో ఏర్పాటు: శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 నిర్మాణ వ్యయాలను తగ్గించే పద్ధతులను సూచించటానికి ప్రణాళికా సంఘంలో ఒక సమితి ఏర్పాటు చేయబడుతున్నట్లు నేడు లోక్‌సభలో ప్రణాళికా మంత్రి శ్రీ జి ఎల్. నందా వెల్లడిచేశారు

సమితికి సహాయంగా ఒక సాంకేతిక యూనిట్ ఏర్పాటు చేయబడుతుంది. సమితి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సాంకేతిక సంస్థలకు సలహాలిస్తుంది

రాష్ట్రాలలోకూడా ఇట్టి సమితుల ఏర్పాటుకు ప్రతిపాదింప బడిందనివారు చెప్పారు.

ప్రణాళికా ప్రాజెక్టుల సమితి నివేదికను వారు సభకు సమర్పించారు ప్రణాళికా డిజైన్లు, అందవాల రచన, పరకుల పరపగా తదితర అంశాలలో అభివృద్ధిని చేకటంద్వారా, మంచిపద్ధతులను అనుసరించటంవల్ల నిర్మాణ వ్యయంలో పెరుగుదలను అరికట్టటం కాని తగ్గించటం కాని సాధ్యమని సమితి సూచించింది.

సంఘ సంక్షేమ పథకాలు

ప్రభుత్వం తోడ్పడుతుందని ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 21.— ఉపాధ్యక్షుడు సంక్షేమకారుల తలపెట్టే ఆదర్శప్రాయమైన పథకాలకు ప్రభుత్వం తూడా తోడ్పడాలని ముంగుకు వస్తుంది. భారతీయ స్త్రీల సంక్షేమ మండలి ఆంధ్రశాఖ జరిగిన ఇతర శాఖలకన్నా మంచి కార్యకలాపాలను సాధించింది" అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న భారతీయ స్త్రీ సంక్షేమ మండలియొక్క స్త్రీ ఉద్యోగ పథకాల మూడో వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ అన్నారు రెడ్‌క్రాస్‌లో జరిగిన యీ ఉత్సవానికి ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు. ఈ మండలికి కంకుష్ఠాపన చేసిన సుజరాత్ గవర్నరు శ్రీ మేధ బాబ్ జంగ్ బహదూర్‌కు జోహార్లు అర్పిస్తూ "యీ సంక్షేమ మండలి ప్రస్తుతం విద్యామంత్రి అధ్వర్యంలో వున్నది గనుక మంచి పురోగతి పూనుకున్నదని" ముఖ్యమంత్రి ప్రశంసించారు

పోర్చుగీసు ఖైదీల స్వదేశ ప్రయాణం

మొదటి జట్టు లిస్బన్ ఆగమనం

లిస్బన్, ఏప్రిల్ 20: పోర్చుగీసు నాకాదళాధికారి మరొకరు నేడు గోవానుంచి లిస్బన్‌కు చేరుకున్నారు భారతీయ కైదునుంచి విడుదలయిన మొదటి పోర్చుగీసు ఖైదీల జట్టులో వీరు వున్నారు. ఖైదీల విడుదలకు పోర్చుగీసు - భారతదేశాల మధ్య అంగీకారం కుదిరిన సంగతి తెలిసినదే

గోవాలో విడుదలయిన ఖైదీలను విమానాలద్వారా కరాచీకి చేర్చుతున్నారు అక్కడనుంచి ఓడలో లిస్బన్ చేరవేస్తున్నారు కేరాక్రజ్ అనే ఓడ నేడు లిస్బన్‌నుంచి కరాచీకి బయలుదేరింది.

స్త్రీలకు ఉద్యోగ సౌకర్యాలు

సంక్షేమ మండలి పథకాలకు రు 3 లక్షలు మంజూరు

హైదరాబాదు, ఏప్రిల్ 21 :— స్త్రీలకు ఉద్యోగ పథకాలు కలుగజేసే నిమిత్తం భారతీయ స్త్రీల సంక్షేమ మండలి నిర్మించే కట్టడాలు తదితర పథకాల నిమిత్తం 3 లక్షల రూపాయలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ పథకాలు పరిస్థితుల ప్రాబల్యం వల్ల జీవన భద్రతాన్ని పొందగల అవకాశాల ద్వారా పొందగల స్త్రీలకు బ్రతుకుతెరువు చూపించే పుష్కలంతో తీర్చిదిద్దటము సంక్షేమ మండలి కార్యదర్శిని శ్రీమతి రోడామిస్త్రీ తెలియజేశారు. సాంప్రదాయ విరుద్ధమని పని పాటలు చేయ నిరాకరించే వారికి అట్టి ఉత్సాహాన్ని కలిగించి ఉద్యోగ ధర్మాన్ని బాధ్యతల్లో కారణ ప్రతిష్టను నిలబెట్టే నిమిత్తము యీ పథకాలు రూపొందిస్తున్నామని ఆమె పత్రికల వారికి చెప్పారు. వార్షికోత్సవంలో శ్రీమతి రోడామిస్త్రీ యీ మండలి యొక్క పారిశ్రామిక సహకార సంస్థ కార్యకలాపాలను పేర్కొన్నారు. ఈ మహిళా ఉద్యోగ పథకం 180 మందికి ఉద్యోగాలను, 80 మందికి శిక్షణను యివ్వగలిగిందని చెప్పారు. 1960-61 సం॥ లో యీ పథకం క్రింద స్త్రీలకు జీతాలరూపేణా అందిన మొత్తం 55000 రూ॥ లు.

ఈపథకంక్రింద మొత్తం 9 టీదుకాణాలను ఆయాచోట్ల అనుపత్రులలో తదితర సంస్థలలో స్థాపించారు ఈ పథకం ఒక ఎంప్లాయిమెంటు ఎక్సచేంజిగా కూడా పనిచేసి నిరుద్యోగులైన స్త్రీల పేర్లను నమోదు చేస్తున్నదనీ, 2000 మందికిపైగా ఉద్యోగాలకై అవిధంగా నమోదు అయ్యారని శ్రీమతి రోడామిస్త్రీ చెప్పారు.

చేనేత ఉన్నివస్త్రాలపై రిబేటు తగ్గింపు

ఉన్నినేత సంఘాలనిరసన

హైదరాబాద్, ఏప్రిల్ 21 : చేనేత ఉన్ని వస్త్రాల అమ్మకంపై ఇస్తున్న 19 శాతం రిబేటును 10 శాతానికితగ్గిస్తూ ఖాదీ కమీషన్ తీసుకున్న నిర్ణయానికి నిరసన ఉన్ని చేనేత సంఘాలు గురువారం నాడు నిరసనదినం పాటించాయి

ఈ సందర్భంగా జరిగిన సభలలో ఖాదీ కమీషన్ నిర్ణయానికి నిరసన తెలియజేస్తూ తీర్మానాలు చేశారు.

చేనేత ఉన్ని వస్త్రాలపై ఇచ్చిన రిబేటును 19 నుండి 10 శాతానికి తగ్గించటంవల్ల ఖాదీ కమీషన్‌ను అర్థించాలని ఈ విషయాన్ని రాష్ట్రకేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకొని రావాలనీకూడ తీర్మానాలు చేశారు

చేనేత ఉన్ని పరిశ్రమ పరిస్థితిని పరిశీలించి దాని అభివృద్ధికి దీర్ఘదృష్టితో ఉన్న ఉన్ని చేత పరిశ్రమకాలు అభివృద్ధికి తీసుకోవలసిన తన కర్తవ్యాలను నిర్వహించే విధానాలకు ఒక సంఘాన్ని నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానాలు చేశారు

చక్కెరధర తగ్గే అవకాశం శూన్యం

ఎక్సైజ్ సుంకంతో ఈ సమస్య ముడిపడి ఉందని లోక్‌సభలో మంత్రి జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : స్వదేశంలో చక్కెర అమ్మకంధరలో తగ్గుదల వుండదని నేడు లోక్‌సభలో కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ సహాయమంత్రి, శ్రీ ఎం ఛాయస్ ఒకరి ప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

చక్కెరధర పెరుగుదరపైన, ఎగ్జైజు పన్నుపైనా ఆధారపడివున్నదని అ రెండూ తగ్గితే కాని చక్కెరధర తగ్గే అవకాశం లేదని వారు తెల్పారు.

అంతేకుండుండు ప్రభుత్వం చక్కెరపై ఎక్సైజు పన్నును తగ్గించనున్నదా అని ఒకరు అడిగిన ప్రశ్నను సభాపతి శ్రీ హుకుంసింగ్ అనుమతించలేదు.

చక్కెర ఎగుమతిని ఎక్కువచేయటానికి తగు చర్యలు తీసుకోబడుతున్నాయని అమెరికా 50,000 పౌరు టన్నుల కోటాను తక్షణం పంపవలసిందిగా అర్థనచేసిందని నేడు, మలయా, మధ్యప్రాచ్య రాజ్యాలు 1.05 లక్షల మెట్రిక్ టన్నులను దిగుమతి చేసుకుంటున్నాయని శ్రీ థామస్ జిల్లడిచేశారు.

గత ఏడాదికన్నా జనవరి-మార్చిలో సుమారు 46,000 మెట్రిక్ టన్నుల అధికంగా ఎగుమతి చేయబడ్డాయని వారు తెల్పారు.

అమెరికా భారత్ నుండి 1 74 లక్షల టన్నుల చక్కెరను దిగుమతి చేసుకుంటున్నది. అందుకు బదులుగా భారత్ అమెరికానుండి ప్రతి గోధుమలను దిగుమతి కోసుకోవలసి యున్నది.

4½ లక్షల బస్తాల చక్కెర నిల్వ

నిజాం షుగర్‌ఫ్యాక్టరీ పరిస్థితి: ప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 21 : ఆగ్నేయఆసియాలోకల్లా పెద్ద చక్కెర ఫ్యాక్టరీ నైజాం షుగర్ ఫ్యాక్టరీ త్వరలో 20 లక్షలు ఖర్చుతో వ్యవసాయపనులకు యంత్రాలను వాడనున్నది

మహారాష్ట్రలో తప్ప తక్కిన వ్యవసాయపనులకు యంత్రాలతో జరుగుతుంది, కనుకనికి కొత్త ట్రాక్టర్లను తెప్పిస్తున్నారు.

ఈ ఫ్యాక్టరీకింద బోధన్‌లో వివిధ కమతాలక్రింద 17 వేలయకరాల భూమి వుంది దేశములో ఏఇతర చక్కెరఫ్యాక్టరీ క్రింద ఇంత కమతములేదు. ఈ సంవత్సరము పగటున యాకరానికి 45 టన్నుల చెరుకుపండింది. నిరుడు పగటు దిగుబడి 38 టన్నులు

యంత్రాల పొదుపులవల్ల పుట్టిన విపరీతముగా పెరిగే అవకాశము వుంది. భారతప్రభుత్వమువారి వివిధ నిర్బంధాలవల్ల ప్రస్తుతము ఫ్యాక్టరీ గిడ్డంగులలో 4½ కోట్లరూపాయల విలువగల 4½ లక్షల బస్తాల చక్కెర నిల్వవుందని ఫ్యాక్టరీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు ఇంత పరకు నిల్వవుండటంవలన ఆర్థికంగా ఫ్యాక్టరీ పడ్డిడి, అనారోగ్యము ఎక్కువగా వుంటోంది కెలకు 60 వేలబస్తాల చక్కెర పుట్టత్తి అవుతూవుంటే భారత ప్రభుత్వము కేలకు 40 వేల బస్తాలను మాత్రము విడుదలచేస్తున్నారు. విధానమును మార్చి, ఎక్సయిజు సుంకమును తగ్గించకపోతే ఫ్యాక్టరీ సాధన సంపత్తి సమ్యయం కష్టమవుతుందని ఆ ప్రతినిధి అన్నారు.

బీడి, సిగరెట్లువల్ల కాన్సర్ వ్యాధి

పరిశోధనలో తేలినట్లు కేంద్ర ఆరోగ్యమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ ఏప్రిల్ 21 బీడీలు, సిగరెట్లను అధికంగా కాల్చటం వలన, గొంతుక పూపిరితిత్తులకు కాన్సర్ వ్యాధి రాకటానికి కల కారణాలలో ఒకటి కావచ్చునని భారత్‌లో జరుపబడిన పరిశోధనలు తెల్పాయని నేడు లోక్‌సభలో కేంద్ర ఆరోగ్యమంత్రి, డా. సుశీలా నాయర్ వెల్లడిచేశారు.

మిల్లు నూలువస్త్రాల మార్కెటు సర్వేపథకం

కోయంబత్తూరులో ప్రస్తుతానికి అమలు

కోయంబత్తూరు, ఏప్రిల్ 20 : కోయంబత్తూరు మిల్లు నూలువస్త్రపరిశ్రమకోరికపై అ.భా. చేనేతసంఘం మిల్లు నూలువస్త్రాలపరిస్థితిని మరియు గ్రేటు పరిశోధనాప్రాజెక్టును ఏర్పాటుచేసింది

ఈ ప్రాజెక్టు నిర్వహణాధారం కోయంబత్తూరులోనిదక్షిణభారతవ్రెస్టయిలే పరిశోధనాసంఘానికి అప్పగించబడింది

ప్రస్తుతానికి ఈ సర్వే కోయంబత్తూరు పరగానికిమాత్రమే పరిమితమై వుంటుంది. ఇందులో గడించుకున్న అనుభవం ఆధారంగా దక్షిణభారతమంతటికి ఒక భారీ మార్కెటు పరిశోధనాకార్యక్రమం ఏర్పాటుచేయబడవచ్చును.

సర్వే సక్రమంగా నిర్వహింపబడటానికి ఒక బలమైనసమితిని ఏర్పాటు చేశారు. సమితిసభ్యుల్లో సుబ్రహ్మణ్యం చేనేత పరిశ్రమ డైరెక్టర్, కోయంబత్తూరు చేనేతపత్రికర్తల సంఘాధ్యక్షుడు, శ్రీ ఎస్. ఆర్ పి. పొన్నుస్వామిచెట్టియార్, తమిళనాడు చేనేత పనివారల సహకార సంఘాధ్యక్షుడు, శ్రీ ఎస్. పి శాచిమూర్తు, కోయంబత్తూరు పత్రికర్తల సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్ సుబ్బారావు, తదితరులు వున్నారు

సర్వే కార్యక్రమంలో ప్రాథమిక పనులు ప్రారంభమయ్యాయి మూర్తి 1968 జాబితి సమితి తన నివేదికను సిద్ధపరచగలదని భావింపబడుతున్నది.

భారత ప్రధాని నిధికి వారానికి డాలరు

అమెరికన్ గృహిణి వదాన్యత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 : సుమారు ఏడాదినుండి ప్రతివారం ప్రధాని కి అమెరికన్ గృహిణి, శ్రీమతి హెచ్. బ్రిట్లిన్ ఒకడాలరు చెక్కును పంపుతున్నారు. ఆ డాలరును నిరు నేద భారతీయుని ఆపోలానికి గాను వుపయోగించవలసిందిగా వారు తెలియచేస్తున్నారు.

శ్రీమతి బ్రిట్లిన్ 540, మూడారో రోడ్డు ఎలిక్సిపాయింట్, అమెరికాలో నివసిస్తున్నారు. వారి మొదటి చెక్కు మే 26, 1961 న చేరింది వారికి 10, 8 ఏళ్ళ వయస్సుగల కూతురు, కొడుకు వున్నారు.

ప్రతి చెక్కు తోపాటు వారు ప్రధానికి, భారతి ప్రజలపట్ల తమకుగల ఆదరాభిమానాలను వ్యక్తంచేస్తూ లేఖను వ్రాస్తారు

ఈ చెక్కు ప్రధాని జాతీయ సంక్షేమ నిధికి సమర్పింపబడింది ఈ నిధి దేశంలోని నిరుపేదలకు సహాయం చేస్తుంది.

బ్రిటిష్ టెక్స్‌టయిల్ సంస్థ ఉపాధ్యక్ష పదవి

తొలి భారతీయుడు డా॥ సంజీవయ్య ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 బొంబాయిలోని బ్రిటిష్ టెక్స్‌టయిల్ సంస్థ పూర్వాధ్యక్షుడుగా బొంబాయి టెక్స్‌టైల్ పరిశోధనాసంఘం సంయుక్త డైరక్టర్, డా సి సంజీవయ్య ఎన్నికయ్యారని బ్రిటిష్ సమాచారశాఖ నేడు ప్రకటించింది.

భారతీయుని కిట్టిగౌరవం దక్కటం ఇదే మొదటిసారి, శ్రీ సంజీవయ్య 1947 లో ఈ సంస్థలో సభ్యుడుగా చేరారు. పెక్కుకాలం పరిశోధకులుగా వున్నారు. మిల్లువస్త్రాల పుట్టత్తిలో వారు పి. హెచ్. డి. పట్టాను పొందారు, సెప్టెంబర్, 1956 నుండి వారు బొంబాయి టెక్స్‌టయిల్ పరిశోధనాసంఘం సంయుక్త డైరక్టర్‌గా వుంటున్నారు

పశ్చిమబెంగాల్ ప్రభుత్వంలో వి కలకత్తా పరిశ్రమల (మిల్లువస్త్రాల) డెప్యూటీ డైరక్టర్ శ్రీ పేరూనందకుందూకు బ్రిటిష్ సంస్థ అసోసియేట్ డిప్లొమాను ప్రదానం చేస్తున్నట్టు ప్రకటించింది,

జైన్ జరిమానా రద్దు

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 భారత రిజర్వ్ బ్యాంకు అనుమతి లేకుండా జర్మన్ బ్యాంకుకు విదేశ ద్రవ్యాన్ని అప్పచ్చారనే నేరంపై శ్రీ శాంతి ప్రసాద్ జైన్‌కు దా ర లక్షల జరిమానాను విధిస్తూ విదేశ ద్రవ్య అప్పగింత వివారణలోర్టు జారీచేసిన ఉత్తర్వును సుప్రీంకోర్టు నేడు త్రోసిపుచ్చింది శ్రీ జైన్ పెట్టుకున్న అపీలును స్వీకరించింది

శ్రీ జైనకు ఎన్‌ఫోర్సుమెంట్ డైరక్టరేట్ డైరక్టర్ విధించిన రు. 5వేల లక్షల జరిమానాను కోర్టు రు. 5 లక్షలకు తగ్గించటంపై భారత ప్రభుత్వం పెట్టుకున్న అప్పీలును కోర్టు త్రోసిపుచ్చింది

నాగార్జున సాగర్

కేంద్రప్రభుత్వ వైఖరికి మంత్రి శ్రీ ఎ. సి. విచారం

నర్సరావుపేట, ఏప్రిల్ 21.'నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రధానంగా ఆహారధాన్యాల విషయంలో లోటు రాష్ట్రాల ఉపయోగార్థం పుట్టించబడినదే కాని, యిప్పటికే మిగులు రాష్ట్రంగావున్న ఆంధ్రప్రదేశ్ కోసం కాదు ప్రాజెక్టు పనులు నిలిపివేయబడుతే తన కేంద్రీకరించుటకల్ల ముఖ్యంగా యితర రాష్ట్రాలకే దెబ్బ' అని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నెల్లూరు నుండి హైదరాబాద్ వెడుతూ యిటీవల యిక్కడ ఆగిన సందర్భంలో చెప్పారు

భక్రానంగల్ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా పరిగణించి, నాగార్జున సాగర్ ప్రాజెక్టునుజాతీయ ప్రాజెక్టుగా పరిగణించనిశేంద్రవిధానంపట్ల విచారాన్ని వెలిబుచ్చారు ఒకరకమైన విషయాల్లోనే విభిన్నమైన నిర్ణయాలు ఎందుకు తీసుకోబడినదో నేను తెలుసుకో లేకున్నానని కూడా ఆయన అన్నారు.

ఇక్కడ ఒకగంటసేపు మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి పురపాలకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ టి. రామకోటయ్య యింటిలోవున్నారు. పత్రికా విలేఖరులు, మున్సిపల్ పన్ను చెల్లింపుదార్ల సంఘాధ్యక్షుడు మంత్రిని కలుసుకొని పట్టణములోని నీటి కొరతను వారి దృష్టికి తెచ్చారు. ట్రాక్టర్లకుగాను అయ్యే ఖర్చును పురపాలకసంఘం భరిస్తే పట్టణానికి కోటప్పకొండనుండి నీరు సరఫరాచేయబడుతుందని మంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి చెప్పారు. (స్వ. వి.)

భారతీయభాషల్లో బౌద్ధగ్రంథాలు

జనరల్ సీవిజాచే పథకం రద్దు

వారణాసి, ఏప్రిల్ 21: 'పాలి త్రిపిటకాను భారతీయభాషలలో ప్రచురించేందు కుద్దేశించబడిన రు 5వేల లక్షల పథకము బర్మాప్రభుత్వం రద్దు చేసింది బర్మాలోని కొన్ని బౌద్ధమత గ్రంథాలను అనువదించి భారతీయభాషలలో ప్రచురించేందుకు బర్మా మాజీప్రధాని శ్రీ ఉనూ కుంజాలుచేసిన పథకాలను జనరల్ నీవిన్ రద్దు పరచారని పూదాబాత్ నుండి అందిన అధికార వార్తల వలన తెలుస్తున్నది.

త్రిపిటకాను పాలీ భాష నుండి కెంగాలి, హిందీ, మరాఠీ, తమిళభాషలోకి అనువదించవలసి వుండినది. (స్వ. వి.)

ఆంధ్రా యూనివర్సిటి సెనేట్ ఎన్నికలు

రిజిస్ట్రార్ ప్రకటన

వాల్తేరు, ఏప్రిల్ 14: ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఇలా తెలియచేస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు యూనివర్సిటీ సెనేట్‌కు తమనుండి కొందరిని ఎన్నుకునే సందర్భంగా ఏప్రిల్ 30-వ తేదీవరకు రిజిస్ట్రార్ కార్యాలయంలో నామినేషన్లు తీసుకోబడును."

రాష్ట్రపతి ఎన్నికకు మే 7 న పోలింగ్

అభ్యర్థులు ముగ్గురిలో ఎవరూ నామినేషన్ ఉపసంహరించుకోని ఫలితం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవుల పోటీలకై నామినేషన్ కాగితాలుచేసిన వారెవ్వరు ఉపసంహరణకు ఆఖరి గడువు అయిన నేడు తమ నామినేషన్లను ఉపసంహరించుకోనందున మే 7 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి

డాక్టర్ రాధాకృష్ణన్ రాష్ట్రపతి పదవికి మరియిద్దరు-శ్రీయుతులు చౌధరీ హరిరామ్, త్రిపురీయాలు పోటీచేస్తున్నారు. ఉపరాష్ట్రపతి పదవికి శ్రీ జకీర్ హుసేన్‌కి ప్రతిగా శ్రీ ఎస్. సి. సాంయుక్త్ నిస్సార్ పోటీచేస్తున్నారు.

అధ్యక్షుని పార్లమెంటు ఉభయ సభలు, రాష్ట్రశాసనసభలూకలిసి ఎన్నుకుంటాయి ఉపాధ్యక్షుని పార్లమెంటు ఉభయసభల సభ్యులూ ఎన్నుకుంటారు

మే 13 వ తేదీనాడు కొత్త అధ్యక్షు, ఉపాధ్యక్షులు పదవీస్వీకారం చేయవలసి వున్నది.

సాంస్కృతిక సమన్వయసాధనలు

లలితకళా అకాడమీల కృషి: మెహిదీనవాజ్ జంగ్ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 20 : వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన లలితకళా అకాడమీలు దేశములో సాంస్కృతిక సమన్వయానికి శక్తివంతములైన సాధనములని కేంద్ర లలితకళా అకాడమీ అధ్యక్షులు, గుజరాత్ గవర్నరు శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ చెప్పారు

శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ ఏర్పాటుచేసిన ప్రథమ ప్రదర్శనమునకు ప్రారంభోత్సవము జరిపారు ఇక్కడ ప్రదర్శించిన వస్తువులను రాష్ట్రంలోను, ఇతర రాష్ట్రాలలోను కూడా ప్రదర్శిస్తే బాగుంటుందని శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ సూచించారు.

దీనస్థితిలో ఉన్న కళాకారులకు అకాడమీ ఆర్థిక సహాయం చేసి ఆందోళన లేకుండా వారు కళోపాసనము చేయుటకు అవకాశము కల్పించాలని చెప్పారు.

123 బండారీలో ఉత్తమమైన పది బండారులు బహుమతులు పంచిపెట్టారు

వర్షమండి బయటకు వచ్చి జీవనము కోసము పాటుపడవలసిందిగా హైదరాబాద్ నగర మహిళలకు గుజరాత్ గవర్నర్ శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ విజ్ఞప్తి చేశారు.

నిన్న సాయంత్రం భారత సేవా సమాజము ఆవరణలో మహిళా ఉద్యోగ సహకార కేంద్రములో మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి హయాంలో అనేక పథకాలు అమలుజరిగి స్త్రీల పరిస్థితి మెరుగు కాగలదని ఆశిస్తున్నామని గవర్నరు చెప్పారు

హైదరాబాద్ ప్రజల పూర్వపు స్థితి గతులను విశదముచేసి కాలానుగుణముగా మార్పు వలసిందిగా విజ్ఞప్తి చేశారు. శ్రీ సంజీవరెడ్డి హయాంలో ముస్లిముల భవిష్యత్తు ఎట్లాంటి భయం లేదన్నారు

కాపీ పట్టుకోగా కత్తిపోటు

పంజాబ్ విద్యార్థి దుస్సాహసం

బటాలా, ఏప్రిల్ 21 : పంజాబు విశ్వవిద్యాలయం పరీక్షలలో ఒక విద్యార్థి కాపీ చేస్తూండగా పట్టుకున్న స్వర్ణసింగ్ అనే ఒక లెక్చరర్‌ను ఆ తర్వాత ఆ విద్యార్థి కత్తితో పొడిచి పారిపోయినట్లు తెలుస్తోంది. స్వర్ణసింగ్ అస్పత్రిలో మరణించాడు. గురువారంనాడు కాపీ పట్టుకున్నట్లు శుక్రవారం పుదయం స్వర్ణసింగ్ పరీక్షాలయం ప్రవేశిస్తుండగా యీ సంఘటన జరిగినట్లు పోలీసుల కథనం వల్ల తెలుస్తోంది పోలీసుల కింకా విద్యార్థి దొరకలేదు.

లోకసభ ఉపసభాపతి

ఏప్రిల్ 23 వ ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: లోకసభ ఉపసభాపతి ఎన్నికను ఏప్రిల్ 23 వ తేదీ నిర్ణయించబడింది.

కాంగ్రెసు ఈ పదవికి అభ్యర్థిగా రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎస్. వి కృష్ణమూర్తి రావును నిలబెట్టాలని నిర్ణయించుకున్నది ప్రతిపక్ష నాయకుడు శ్రీ కైలాస్ సింగ్ నిలుచుంటున్నారు.

శ్రీ కృష్ణమూర్తి రావుపేరును కాంగ్రెసు పార్లమెంటరీ కార్యదర్శి డా॥ రాంసుభాగ్ సింగ్ ప్రతిపాదించగా కేంద్రదక్షిణ శాఖామంత్రి శ్రీ రఘురామయ్య బలపరిచారు.

నామినేషన్లు ఏప్రిల్ 23 వరకు స్వీకరించబడుతున్నవి.

ఉపసభాపతి ఎన్నిక ఏకగ్రీవంగా జరగటానికి డా॥ రాంసుభాగ్ సింగ్ ప్రతిపక్షాలపక్షనాయకులను సంప్రతిస్తున్నారని కాని వారు తమతో సంప్రతించకుండా కాంగ్రెసు అభ్యర్థిని నిర్ణయించిందని ఆరోపిస్తున్నారని తెలియచున్నది

1957 లో ఉపసభాపతి ఎన్నికపోటీ లేకుండా జరిగింది

బండిపాలెం ఉత్తమ పంచాయతీగా ఎన్నిక

నందిగామ, ఏప్రిల్ 19 : నందిగామ మండలంలోని పంచాయతీలలో 1960-61 సంవత్సరమునకు బండిపాలెం పంచాయతీని ఉత్తమ పంచాయతీగా గుర్తించి ప్రభుత్వం రు 1000 బహుమతి కరించింది.

మహాదేవన్ మృతికి సంతాపం

తమలాపురం, ఏప్రిల్ 11 : ఆంధ్ర విశ్వవిద్యాలయ భూగర్భ శాస్త్రశాఖ ప్రధానాచార్యులు డా మహాదేవన్ హఠాన్మరణానికి ఆంధ్ర మహాజనసభ అధ్యక్షులు శ్రీ జి వి సుబ్బారావు గాడవంతాపాన్ని వెలిబుచ్చారు

"భూభౌతిక శాస్త్ర పరిశోధనలోను, మహా సముద్ర పరిశోధనలోను ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులకు అమిత ఆసక్తిని డా. మహాదేవన్ కల్గించారు కోనసీమ అభివృద్ధి మహా సభాధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్‌లో రవాణా నౌకా రవాణాకు అత్యంతావశ్యకమైన బ్రహ్మపుత్రం పథకంను గట్టిగా బలపరచారు నేడు మన దేశానికి అవసరమైన, నిజమైన ఆదర్శగురువు డా మహాదేవన్" అని శ్రీ సుబ్బారావు సంతా

కుట్ర చేసినట్లు సలాన్ పై ఆరోపణ

మరణశిక్ష తప్పదని అభిజ్ఞుల నమ్మిక: ఫ్రెంచి రహస్య సంస్థకు కొత్తనాయకత్వం

పారిస్, ఏప్రిల్ 21: రహస్యసేనా సంస్థ సంస్థాపకుడు, మాజీ జనరల్ రావుల్ సలాన్ 'ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్రపన్నాడు' అని నేడు కాంటో కారాగృహంలో ఆయనమీద నేరారోపణ పుష్కలమైన మేజిస్ట్రేటు ఆరోపించాడు.

ఆల్జీయర్స్‌లో గత ఏప్రిల్‌లో జరిగిన సైనికకుట్ర సందర్భంగా మరియు, అతరువాతి రహస్య సేనాసంస్థ నిర్వహించిన కార్యకలాపాల సందర్భంగా రావుల్ సలాన్‌కు పారిస్ మధ్యలో విచారించకలదని, ఈ విచారణ ఉన్నత న్యాయస్థానంముందు జరగగలదనీ తెలుస్తున్నది.

తీవ్రమైన నేరానికి పాల్పడటానికి 'ఫ్రెంచి ఆల్జీరియా'కు సమముఖులైన పలువురు న్యాయవాదులను సలాన్ ఎన్నుకున్నాడు. అయినా ఆయనకు మరణశిక్ష తప్పదనుకుంటున్నారు.

సలాన్ విచారణలో మాజీ జనరల్ ఎడ్మండ్ జౌహార్‌ను సాక్షిగా ప్రవేశపెట్టగలరని ఆశిస్తున్నారు. ఇది దీనివరకే మరణశిక్ష విధింపబడి మరణాన్నెదురుచూస్తున్నాడు.

'రహస్య సేనాసంస్థ జాతీయ్యెదురు పోరాటమై పోతున్నది' అని తిక్ స్థాపకుడు సలాన్ నేడు తన్ను ప్రశ్నించిన మేజిస్ట్రేటుతో అన్నాడు.

'రహస్య సేనాసంస్థలోని వారిలో అధికసంఖ్యాకులకు ఉద్రేకం జాతీయవాదులు. ఫ్రాన్సులో రహస్య సేనాసంస్థను పునర్నిర్మించకలనిందిగా ఉత్తర్వులు జారీచేశాను. వీరివిషయమై తీవ్ర ప్రయత్నాలు చేయటానికి పథకం తయారుచేశాను. నా సేనానులకు చంపటంలోమాత్రమే అసక్తి. నేను మీ రక్షణకు సేంత మర్యాదర్హుణ్ణి కాను' అని సలాన్ తన ముందు పంజాయీ కూచున్న మేజిస్ట్రేటుముందు వాగ్మూలం ఇచ్చాడు.

రహస్య సేనా సంస్థకు కొత్త నాయకత్వం

రహస్య సేనాసంస్థ బాధ్యతనన్నిని తాను అధికారికంగా స్వీకరిస్తున్నట్లు మాజీ జనరల్ పాల్ గార్డీ విస్పష్ట ఒక రేడియో ప్రకటన చేశాడు. గతంలో సైనికకుట్రలో పాలొన్నందుకు పాల్ గార్డీని ఆయన పక్షాలతో విచారించిన ఫ్రెంచి న్యాయస్థానం ఆయనకు మరణశిక్ష విధించివుంది.

ఆల్జీరియా లో వివిధసంస్థల ప్రతినిధులతో కూడిన ఒక సహకారసంస్థను తాను స్థాపించనున్నానని, ఈ సంస్థ రహస్య సేనాసంస్థకు సహకారంగా ఉండగలదని ఆయన ఈ ప్రకటనలో వెల్లడించాడు.

ట్రంక్ మార్గాలలో ఎక్కువ విమానాలు

భారత విమానసంస్థ కొత్త కార్యక్రమం

రాత్రి టపానర్వీసుకు వైకౌంట్లు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: 1961-62 లో కంటే 1962-63 ఆర్థికసంవత్సరంలో ట్రంక్ రూట్‌లో ఎక్కువ విమాన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు భారత విమాన సంస్థ వెల్లడించింది.

1961 అక్టోబర్ నుండి 62 మార్చి అఖరుకు వైకౌంట్ విమానాలు 11,500 గంటల కాలం నడిచివుండగా 62-63లో అదే కాలములో 21,540 గంటల కాలము నడుపబడుతుంది. ఉదాహరణకు బొంబాయి-ఢిల్లీ రూట్‌లో 1961-62లో రద్దీ సమయంలో 28 సార్లే విమానం నడిచివుండగా 62-63 లో 88 సార్లు తిరుగుతుంది. అదేవిధంగా బొంబాయి-మద్రాసు సైనులో ఫ్రీక్వెన్సీస్ (విమానం తిరిగే సంఖ్య) 7 నుండి 14 కు, కలకత్తా-ఢిల్లీ రూట్‌లో 11 నుండి 21 కి పెంచబడుతుంది.

భారత విమానసంస్థ యొక్క విస్తరణ కార్యక్రమం లోక్ సభలో నేడు ప్రశ్నోత్తరాలలో పభ ముందుంచబడిన ప్రకటనలో వివరించబడివున్నది.

విమానసంస్థ 1962-63 లో చేయదలచిన ప్రధానమైన మార్పు రాత్రి పూట టపాలీ తీసుకుపోయే విమాన సర్వీసు విషయంలో. ప్రధాన నగరాలైన ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తాలకు రాత్రిపూట సరాసరి వైకౌంట్ విమానాలు నడుస్తవి. బొంబాయినుండి కలకత్తాకు నాగపూర్ మీదుగా సైక్లోమాస్టర్ విమానము నడుస్తుంది. ఢిల్లీ-గ్వాలియర్-భోపాల్-నాగపూర్‌ల మధ్య నడిచే డకోటా విమానము పగటిపూట నాగపూర్-ఢిల్లీ మధ్య నడుస్తుంది.

రెండవ జట్టుకు చెందిన రాత్రి విమానాలు రాగానే 1962-63 లో కొన్ని ప్రాంతీయమార్గాల్లో, ముఖ్యంగా దక్షిణాదిన పశ్చిమ తీరంలో డకోటా విమానాల స్థానే వాటిని నడుపుటకు భారత విమానసంస్థ తలపెట్టినది.

ఛండీఘర్, ఏప్రిల్ 21: హిమాలయా పర్వత ప్రాంతాలైన కసౌలీ లోయ సెలాన్ విమాన జక్షత్రాలమంచి పంజాబ్ శాసనసభకు ఎన్నికలు నేడు పూర్తి అయ్యాయి. ఉదయంకంటె మధ్యాహ్నం పోలింగు చురుకుగా ప్రశాంతంగా సాగింది.

పాలం విమానాశ్రయంవద్ద రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, నేపాల్‌రాజు మహేంద్రకు మొన్న స్వాగతం చెప్పినప్పటి చిత్రం

సిమెంటు పరిశ్రమ కార్మికుల బోనస్ సమస్య

ప్రభుత్వం కలుగజేసుకొనకపోతే మే 15 నుంచి 85 వేలమంది సమ్మె

బొంబాయి, ఏప్రిల్ 22: 1960-61 సంవత్సరానికి కాముకోరిన బోనస్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కలుగజేసుకొని ఏమీ చేయకపోతే, జోన్‌లోని 30 సిమెంటు ఫ్యాక్టరీలలో పనిచేసే 85 వేలమంది కార్మికులు మే 15 నుంచీ సమ్మె ప్రారంభించే మూడవ కనిపిస్తోంది.

భారత జాతీయ సిమెంటు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు హెచ్. ఎస్. త్రిపాఠీ ఈ విషయమై ఇట్లా అన్నారు: సిమెంటు ధరలను నిర్ణయించేందుకు నియమింపబడిన టారిఫ్ కమిషన్ ముందు సిమెంటు ఫ్యాక్టరీల యజమానులూ కార్మికులూ కూడా బోనస్‌ను గురించికూడా ఏదో ఒక సిఫార్సు చేయాలని కోరివున్నారు. అయినా ఆ కమిషన్ అనంగతి ఎత్తుకోలేదు. ఇప్పుడు జోన్‌లో పాలీకా 90 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి అవుతోంది. ఇది టన్ను 1 కి రూ. 124 చొప్పున వాడకందార్లకు అమ్ము బడుతోంది. సిమెంటుకు ఇంత డేలలోనూ ఇంత ధరలేదు. 1960-61 లో 3 లక్షల టన్నుల సిమెంటు ఎగుమతి చేయబడింది దానిధర టన్ను 1 కి రూ. 82 లు మాత్రమే.

టన్ను 1 కి 50 పయాలపైల చొప్పున ధర పెంచితే 45 లక్షలు ఆదాయం వస్తుంది. ఆ మొత్తం కార్మికులకు మూడు నూటాలుతరం బోనస్‌గా ఇవ్వటానికి సరిపోతుంది. ప్రభుత్వం యజమానులకు టన్నుకు రూ. 18 ల చొప్పున లాభం వచ్చే అవకాశం కలిగించింది. కాని కార్మికులకు బోనస్ రూపంలో ఎటువంటి లబ్ధీ కలిగించలేదు.

కాబట్టి రెండు మూడు వారాలలో ప్రభుత్వం ఈ విషయమై కలుగజేసుకొనకపోతే కార్మికులు సమ్మెచేయదలచినట్లు కనిపిస్తుంది.

దొంగబంగారం కేసు

భారతసంస్థ అధికారికి ఖైదు

బెంగళూరు, ఏప్రిల్ 21: ఇక్కడ ఎయిర్ ఇండియా విమానసంస్థకు చెందిన స్టేషన్ ఇంజనీరు డెన్నిస్ పీటర్ మూర్‌కు దొంగ బంగారం కలిగి ఉన్నాడనే నేరంపై సెషన్సు మేజిస్ట్రేటు 9 నెలల ఖైదు విధించారు.

విమానాశ్రయంలోఉన్న మూర్ కార్యాలయంలోని ఒక సెల్లో 2000 కాన విలువగల బంగారం కనిపించటంతో కస్టమ్సు అధికారులు ఆయనపై కేసుపెట్టారు. ఈ బంగారం దిగుమతి అయినదికాదనీ, ఎగుమతి నిషేధించబడిందనీ, నిందితుడు తనుతో పూర్తిగా సహకరించాడనీ కస్టమ్సు అధికారి మేజిస్ట్రేటు ముందు సాక్ష్యమిచ్చారు. ఇలాంటి సంఘటనలతో తన కింతకుముందు సంబంధంలేదనీ, దొంగబంగారంరవాణాచేసే ముఠా తన్నొక సాధనంగామాత్రమే ఉపయోగించిందనీ, ముఠావారులమధ్య యిబ్బందులలో తాను అధికారులతో సహకరించగలననీ నిందితుడు అన్నాడు.

లోక్ సభ్యుని బహు భాషాపాండిత్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: అనేక భాషల్లో ప్రసంగించడం మూలంగా ప్రభుత్వ విలేఖరులకు చాలా చిక్కులు కలుగుతాయని లోక్‌సభాపతి సర్దార్ హుకుమ్ సింగ్ నేడు ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ప్రియాగుప్తా (ప్ర. సో.)కు సూచించారు.

శ్రీ గుప్తా రైల్వే బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్నారు. ఆయన ప్రసంగం ఇంగ్లీషు, హిందీ, బెంగాలీ భాషల్లో సాగింది. హిందీలోగాని, ఇంగ్లీషులో కాని ప్రసంగించవలసిందిగా సభాపతి కోరారు.

శ్రీ గుప్తా తాను లోక్‌సభకు రావడం ఇదే ప్రథమ పర్యాయమని, మాతృభాషలుగా హిందీ, ఇంగ్లీషు, బెంగాలీ, అస్సామీ భాషల్లో ప్రసంగించడం తన కలవాటని, అయితే ఇకనుంచి ఆనేక భాషల్లో మాట్లాడడం మానివేసి, హిందీలోగాని, ఇంగ్లీషులోగాని మాట్లాడతానని హామీ యిచ్చారు.

శ్రీ గుప్తాయే మళ్ళీ ఒక సందర్భంలో రైల్వేమంత్రిని 'దోస్తా' (మిత్రమా) అని సంబోధించారు. తోటి సభ్యులనుగౌరవసభ్యులని సంబోధించాలని సభాపతి సూచించారు.

పురపాలక సంఘాలకు ఆర్థిక సహాయ సంస్థ

ప్రభుత్వ పరిశీలన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 21: రాష్ట్రంలోని పురపాలకసంఘాల అభివృద్ధికి ఆర్థికసహాయం చేసేందుకు ఒకసంస్థను నెలకొల్పాలన్న ప్రతిపాదనను ప్రభుత్వము పరిశీలిస్తోందని పురపరిపాలన వ్యవహారాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేటి పౌరసంఘాల ఇక్కడి ప్రతికా ప్రతినిధులకు తెలిపారు.

అయితే ఈ సంస్థను నెలకొల్పటలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు వున్నాయనీ, ఈ విషయమై అధికారులతో సంప్రదిస్తున్నామనీ, ఈ సంస్థ ప్రజాపతాకారములేనిదే అయ్యప్రదముకాదని కూడా ఆయన అన్నారు.

ఈ పట్టణములోని కృష్ణలంకపైగల విజాప నిషేధపుటుత్తర్వును ఉపసంహరిస్తూ సన్నాహే ఉత్తర్వు జారీచేసే పట్లు మంత్రి వెల్లడించారు.

ఈ పట్టణము పరిశుభ్రతకు సంబంధించి ప్రత్యేకోద్యోగికి తాను కొన్ని సూచనలు చేసినట్లు తుళ్ళ ప్రశ్నకు సమాధానము ఇచ్చారు.

కార్మిక సంఘాల నమోదు

హైదరాబాద్, ఏప్రిల్ 17: కార్మిక సంఘాల చట్టం క్రింద కరీంనగరజిల్లా చేనేత కార్మికసంఘం, పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులోని "బట్టు కార్మిక సంఘం" నమోదు అయినవి.

కృష్ణా, గుంటూరు జిల్లాలలో పల్లెలకుకూడా నీటిసరఫరా

ప్రభుత్వ సంకల్పం: విజయవాడ పుష్కరంఘాట్ పథకం ప్రారంభిస్తూ మంత్రి శ్రీ ఆలపాటి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 21: "కృష్ణా, గుంటూరు జిల్లాలలోని పట్టణాలకేగాక పల్లెలకు కూడా నీటిని సరఫరా చేసేందుకు ఒక సమగ్రమైన పథకమును రూపొందించి అమలుజరుపడం సాధ్యమవుతుందా అనే విషయమై ప్రభుత్వము ఆలోచిస్తున్నది" అని మున్సిపల్ పరిపాలనమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేటిరాత్రి యిక్కడ పుష్కరంఘాట్ నీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

విజయవాడ పట్టణంలో మంచినీటి సరఫరాను మరింత పెంచేందుకుగాను నిర్మింపబడిన గాంధివనగర్ రిజర్వాయర్ నుండి నీటిని వదలుతూ, నీటి అవసరమెక్కువగా వున్న కూచిపూడి, లబ్బీపేట, సీతారాంపురం ప్రాంతాలకు, ఏలూరు రోడ్డు, పూర్ణానందం పేటలలోని ప్రాంతాలకు నీటి సరఫరా పథకాలను అమలు జరుపడంలో సౌకర్యమైన సంతృప్తికరమైన అవస్థము జరుగకుండా చూడవలసిందని, యిందుకు లాంఛనంగా జరిపే కార్యక్రమంతా విరమించమనికూడా మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుకు సలహా యిచ్చారు.

అభివృద్ధి పథకాలను అమలు జరుపుటకు పన్నులు పెంచడం తప్పనిసరి గనుక పన్నుల హెచ్చింపుపై ఆదోళన చేయవద్దని మంత్రి విజ్ఞప్తిచేశారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య యింకా యిలా అన్నారు:

"విజయవాడ పౌరులు తమకు అవసరమైన సౌకర్యాల దృష్ట్యా ఆలోచించాలని, విజయవాడలో ఇతరచోట్ల కంటే పన్నులు ఎక్కువా, తక్కువా? అని ఆలోచించవద్దని కోరుతున్నాను.

రాష్ట్రములో నీటిసరఫరా సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వము అత్యంత శ్రద్ధవహించింది. ఇందులో పంపింగ్ మెషీన్లు, పైపులలాంటి సాంకేతిక పరికరాలకొరత ప్రధానమైన ఆటంకముగా వున్నది. రాష్ట్రములో మంచినీటిసరఫరాను మెరుగు పరచేందుకు, మురుగునీటిపారుదల పథకాల అమలు జరిపేందుకు ప్రభుత్వము అవసరమైన తర్వలన్నీ తీసుకుంటుంది. పట్టణాల అభివృద్ధికి నిధులు అవసరము. ఈ నిధులను సమకూర్చుకునేందుకు మున్సిపాలిటీలకు ప్రధానమైన ఆదాయ మార్గము పన్నులు. పన్నులు పెంచడంపై ఆందోళన జరుపడం మంచిదికాదు."

గాంధివనగర్ రిజర్వాయర్ నుండి నీటిని వదలడంతో కృష్ణలంకనుండి, పుష్కరం ఘాట్‌లోని రెండు గొట్టపు బావులనుండి సరఫరాఅయ్యే నీటితో పనా పట్టణానికి దినానికి 48 లక్షల గాలన్ల నీరు సరఫరా అవుతుంది. ఈ పథకానికి మొత్తము 7 లక్షల గాలన్ల నీరు సరఫరా చేయగల రెండు గొట్టపు బావులనుండి నీరు సరఫరా చేయబడుతుంది.

అంతకుముందు మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య తదితరులకు స్వాగతం చెబుతూ విజయవాడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసరు శ్రీ అజిత్ సింగ్ పట్టణములో నీటిసప్లయిని ఎక్కువచేసేందుకు మున్సిపాలిటీ జరుపు చేసిన కృషిని క్లుప్తంగా సమీక్షించారు. కార్యక్షమైన బృహత్ "నీటి సరఫరా పథకాన్ని" అమలు జరిపేందుకు (అందవాలు తయారు చేయబడినవి.) జీవితీమీపంస్థనుండి ఋణము పొందటానికి త్వరలో చర్య తీసుకోవలసిందిగా మంత్రికి విజ్ఞప్తిచేశారు. పుష్కరఘాట్ గొట్టపుబావులు, గాంధివనగర్ రిజర్వాయర్ నుండి ముఖ్యంగా ఎండా కాలంలో నీటిని సమకూర్చగలిగేట్లు పాటికి సంబంధించిన పనినిపూర్తిచేయుటకు కృషిపడి పనిచేసిన మున్సిపల్ ప్రజారోగ్యశాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులను శ్రీ అజిత్ సింగ్ ప్రశంసించారు.

మున్సిపల్ ఇంజనీరు శ్రీ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుతము గాంధివనగర్ ప్రాంతములో 89 పబ్లిక్ కొళాయిలు వున్నవని, 627 ఇళ్లకు కొళాయిలు వున్నవని, నీటికి నేడు ప్రారంభించబడిన రిజర్వాయర్ నుండి నీరు సప్లయి చేయబడుతుందని తెల్పారు. (ఈ రిజర్వాయర్ లో 8 లక్షల 20 వేల గాలన్ల నీరు పడుతుంది.) మరికొన్ని ఇండ్లకు కొళాయిలు ఇచ్చేందుకు తగినంతనీరు వున్నదని, కాని నీటిని సరఫరాచేసే కాల్వలు తీసివేసి పైప్ వేసేవరకు అదనంగా ఇళ్లకు కొళాయిలు ఇచ్చేందుకు వీలుపడదని శ్రీ వెంకటేశ్వరరావు వెల్లడించారు.

నీటిసరఫరా పథకానికి సంబంధించిన సాంకేతిక అంశాలను వివరించే నివేదికను ప్రజారోగ్యశాఖ ఇంజనీరు చదివారు. ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ కె. రామస్వామి వందనసమర్పణ చేస్తూ, రాష్ట్రంలోని పట్టణాలకు సంబంధించిన వివిధములైన నీటిసరఫరా పథకాల విషయంలో మంత్రి చాలా శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు.

ఇళ్ళుకూలి 12 మరణాలు

పెషావర్, ఏప్రిల్ 22: ఇక్కడ రెండురోజులనుంచి కుంధర్ప్ కురుస్తున్నందున జనసమ్మర్దం ఎక్కువగా వున్న ప్రాంతంలో సుమారు 800 ఇళ్ళు కూలిపోవటమో, బాగా పగుళ్లుపడటమో జరిగింది. కూలిపోయిన ఇంటిగుట్టల క్రిందపడి 12 మందిమరణించారు.

ఇదే ఎసో—పెట్రోలియం శక్తియొక్క క్రొత్త చిహ్నము!

Esso

ఈ ఎసో చిహ్నము కనిపించిన తన్నిచోట్ల పరిశ్రమలు మరియు ప్రజలు విజ్ఞాన పరిశోధన ఫలితములను పొందుతారు. స్థానికి ఎసో డీలరు లేక ప్రతినిధి వారి ప్రదేశపు జనులను ప్రపంచమంతటా పెట్రోలియం శక్తిని అందచేసే యీ అంతర్జాతీయ కంపెనీయొక్క అపారమైన సౌకర్యముల లాభము పొందేలా చేస్తాడు. అందువలన, అప్పుడు ఎసో తయారులు, ఎసో పరిశోధన, ఎసో పారిభాషిక సహాయము అందరికీ అందుబాటులో ఉంటాయి. ప్రపంచములో పురోగమిస్తున్న అనేక యితర ప్రదేశములలో సేవచేసినట్టే యిప్పుడు మీకూ మేము సేవచేస్తాము.

ఎసో-పరిశోధన పెట్రోలియంతో అద్భుతాలను చేస్తోంది!

ఎసో స్టాండర్డ్ ఈస్టర్న్, ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో స్థాపింపబడినది)

Printed and Published for Nageswara Rao Estates (Private)Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras 22244 & 21747 Hyderabad 5703.